www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

గురువారం 27, మార్చి 2025 | సంపుటి : 15 | సంచిక : 156 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

akshithanews | akshithatelugudaily




## కేటీఆర్‌పై నకిరేకల్
# పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వార్త 2లో

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో
# ప్రజాస్వామ్యం ఖూనీ



అనాడు మాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు
రేవంత్ మంచోడు కాబట్టే.. మీరు మాట్లాడుతున్నారు
అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు

వార్త 2లో

## అసెంబ్లీలో వాడీవేడిగా
# మాటల యుద్ధం



కేటీఆర్ వర్సెస్ భట్టి
కమీషన్ లేనిదే పనులు కావడం లేదంటూ కేటీఆర్ ఆరోపణలు
నిరూపించకపోతే.. క్షమాపణలు చెప్పాలని భట్టి డిమాండ్

వార్త 2లో

## బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల
# నిషేధానికి సిట్

- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు
- ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

వివరాలు 2లో..

బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు.



## ఉప ఎన్నికల ప్రచారంపై
# సిఎం ఘాటు వ్యాఖ్యలు

- బిఆర్ఎస్ బాటలో మేం నడవడం లేదన్న సిఎం రేవంత్
- సిఎం వ్యాఖ్యలపై అసెంబ్లీలో బిఆర్ఎస్, ఎంఐఎం ఆందోళన

వివరాలు 6లో..

తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య లపై దుమారం చెలరేగింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం సుప్రీంకోర్టులో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలా మాట్లాడుతారని ప్రతిపక్ష బీఆర్ఎస్, ఎంఐఎం సభలో ఆందోనళనకు దిగాయి.





## తెలంగాణలో
# ఫ్రెండ్లీ పోలీసింగ్

- శాంతిభద్రతల విషయంలో రాజీలేదు
- గత బిఆర్ఎస్ భుత్వం లాగా వ్యవహరించడం లేదు
- శాంతిభద్రతలపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

వార్త 2లో

## రేషన్‌కార్డుదారులకు
# సన్నబియ్యం

- 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు
- మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
- తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం
- అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



వార్త 2లో

## పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం

హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :

"నేను తెలుగు గడ్డ మీద పుట్టాను. నా మాతృభాష తెలుగు. అందుకే నేను హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడలేను. నేను తెలుగు వ్యక్తిని" అని తెలంగాణ మంత్రి సీతక్క శాసనసభలో అన్నారు. మజ్లిస్ పార్టీ శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు హిందీ, ఇంగ్లీష్ రాదని చెబుతున్నారని, కానీ తాను తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానని ఆమె అన్నారు.






అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో ప్రీమియర్ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా పీటర్ మాలినాస్కస్ ఎంపీ బృందం మర్యాద పూర్వక భేటీ.

## ఉప్పల్ స్టేడియానికి ప్రత్యేక బస్సులు

### క్రికెట్ లవర్స్‌కు ఆర్టీసి శుభవార్త

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ప్రారంభమై.. మ్యాచ్‌లు ఉత్కంఠగా సాగుతున్న క్రమంలో ఉప్పల్ స్టేడియంలో కూడా పలు మ్యాచ్‌లు నడుస్తున్నాయి. ఇప్పటికే ఓ మ్యాచ్ పూర్తయ్యింది. మరిన్ని మ్యాచ్‌లు నడవబోతున్నాయి. ఈ క్రమంలో తమ అభిమాన జట్లకు సపోర్ట్ చేస్తూ.. ఫ్యాన్స్ స్టేడియంలో సందడి చేస్తున్నారు. అలా స్టేడియంకు వెళ్లే ఫ్యాన్స్ కోసం ఆర్టీసి శుభవార్త అందించింది. ఐపిఎల్‌కి వచ్చే ఫ్యాన్స్‌కి ఇబ్బందులు కలుగకుండా గ్రేటర్‌లోని వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్‌కు ప్రత్యేక బస్సులను ఆపరేట్ చేస్తున్నట్లు- ప్రకటించింది. గ్రేటర్ పరిధిలోని 24 డిపోల నుంచి 60 ప్రత్యేక బస్సులను ఆపరేట్ చేయనున్నారు. ఉప్పల్‌లో ఐపిఎల్ మ్యాచులు జరిగే తేదీల్లో అంటే మార్చి 27, ఏప్రిల్ 6, ఏప్రిల్ 12, ఏప్రిల్ 23, మే 5, మే10, మే 20, మే 21 తేదీల్లో ఈ బస్సులు అందుబాటు-లో ఉండనున్నాయి.



# కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పది పరీక్షల్లో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు. కాగా.. ఈనెల 21న నకిరేకల్‌లో టెన్త్ ఎగ్జామ్ పేపర్ లీకేజ్ ఘటన తీవ్ర కలకలం రేపింది. పరీక్ష ప్రారంభమైన కొద్దిసేపటికే తెలుగు ప్రశ్నాపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. నల్గొండ జిల్లా నకిరేకల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రంలోని 8వ నెంబర్ గది నుంచి తెలుగు ప్రశ్నాపత్రం లీకైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై వేగంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పేపర్ లీకేజీకి బాధ్యులైన చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌ను విధుల నుంచి తొలగించగా.. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇన్విజిలేటర్‌ను కూడా సస్పెండ్ చేశారు. అంతే కాకుండా ప్రశ్నపత్రం లీకేజ్ అవడానికి ఓ విద్యార్థిని కారణం అంటూ ఆమెను డిబార్ చేశారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

**ఆనాడు మాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు**

**రేవంత్ మంచోడు కాబట్టే..మీరు మాట్లాడుతున్నారు**

**అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఆనాడు విపక్ష సభ్యులను కనీసం మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అంతేగాకుండా విపక్షమే లేకుండా చేయాలని కుట్ర చేశారని మండిపడ్డారు. తెలంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్‌లో ఉన్నారని లేదంటే.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు జరిగాయని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని.. తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన అధికార దుర్వినియోగానికి ఉదాహరణ అని అన్నారు.పోలీస్ అధికారులు కూడా బీఆర్ఎస్ అధికార దాహానికి బలయ్యారని.. బీఆర్ఎస్ పెద్దలు చెప్పిన అందరి ఫోన్లు ట్యాప్ చేసి ఇప్పుడు ఇబ్బందుల్లో చిక్కుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ చేయించిన పాపాలతో పోలీసులు విదేశాలకు పారిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పోలీసు వ్యవస్థను దారుణంగా వాడుకుందని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపైనా తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ పీసీసీ పదవిని రూ. 50 కోట్లకు కొన్నడని కోమటి రెడ్డి అన్నాడని కెటిఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై కోమటి రెడ్డ రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం లేకుండా చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు మాకు నీతులు చెప్తున్నారని ఎద్దేవ చేశారు. ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. మీకు నాయకుడే లేడు.. సభకు రావడమే మానేశారని తెలిపారు. ప్రజల సమస్యలు చెప్పడానికి సభకే రావడం లేదు. రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టి మీరు ఇంకా ఫామ్ హౌస్ లో ప్రశాంతంగా ఉన్నారు. లేకుంటే నిన్నటి నుంచి ఒకలెక్కా.. ఇవాల్టి నుంచి ఇంకో లెక్క అన్నట్టు ఉండేది. సైరన్ సప్పుడు లెకుండా తిరుగుతున్నారు కాబట్టి వాళ్ళు అంత పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ లీడర్లు అందరి ఫోన్లు ట్యాప్ చేసి అధికార దాహానికి బలై పోయారు. అహంకారంతో సాగింది బీఆర్ఎస్ పాలన.. మేము ఆరుగురం ఉన్నప్పుడు మా గొంతు నొక్కారు. సభ మీ సొంతమా అని అడిగారు. ఇప్పుడు నేను అడుగుతున్న.. సభ మీ సొంతమా మరి.. వచ్చినప్పటి నుండి ఒకటే గొడవ.. మీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.. ఆ టైమ్ ప్రజల కోసం కేటాయిస్తే చాలు అని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

# అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం

**కేటీఆర్ వర్సెస్ భట్టి**

**కమీషన్ లేనిదే పనులు కావడం లేదంటూ కేటీఆర్ ఆరోపణలు**

**నిరూపించకపోతే.. క్షమాపణలు చెప్పాలని భట్టి డిమాండ్**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ.. స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధరణి ఓ దుర్మార్గమైన చట్టమంటూ డిప్యూటీ సీఎం భట్టి మండిపడ్డారు. పార్ట్-బీ పేరుతో భూములు దోచుకున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యమాలతో వచ్చిన చట్టాలను ఒక్క కలంపోటుతో వెనక్కు తీసుకెళ్లారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల్లో చెప్పాం .. చెప్పినట్టుగానే భూ భారతిని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



# బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్

**వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు**

**ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం**

**శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు**

**అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మి.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ-ం వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ఎస్ నాయకుడు ముద్దాయి. మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడు తున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు. గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంతమాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను అని సీఎం పేర్కొన్నారు.మాకు తరతమ భేదాలు లేవని, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

# తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

**శాంతిభద్రతల విషయంలో రాజీలేదు**

**గత బిఆర్ఎస్ భుత్వం లాగా వ్యవహరించడం లేదు**

**శాంతిభద్రతలపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ పోలీసులు రూ.185 కోట్లు బాధితులకు వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు. ఆనాడు కేసులను నమోదు చేయకుండా బాధితులను భయపెట్టించారు.. కానీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో మేం చేతల్లో చూపించామని అన్నారు. పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మిస్తున్నామని.. రంగారెడ్డి జిల్లా మంచిరేవులో ఈ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు విద్యను అందిస్తామని చెప్పారు. ఇప్పుడు తెలంగాణ పోలీసులు స్వేచ్ఛగా కేసులు నమోదు చేస్తున్నారని.. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతల చెప్తేనే కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. మంథనిలో అడ్వకేట్ దంపతుల మర్డర్ జరిగితే.. ఈ ఘటనలో పోలీసులు ఎలా వ్యవహరించిన తీరు అందరి చూశారని విమర్శించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ఇప్పుడు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన టీజీ న్యాబ్‌ను మరింత బలోపేతం చేసేందుకు కొత్త పోస్టులు మంజూరు చేశామని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని పోలీసులు కేసులు వేగంగా పరిష్కరిస్తున్నారని కొనియాడారు. సైబర్ నేరాలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నామని.. సైబర్ సెక్యూరిటీ యావత్ దేశం సమస్య అని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని.. ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మానిటరింగ్ చేయాలని నిర్ణయించామని తెలిపారు. ట్రాఫిక్‌కు సంబంధించి అదనపు సిబ్బందిని నియమించామని గూగుల్ మ్యాప్ ఉపయోగించుకుని ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇతర మెట్రో సిటీలతో పోల్చితే.. మన ట్రాఫిక్ నియంత్రణ బాగుందని అన్నారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాలను మరింత పటిష్టం చేస్తున్నామని అన్నారు.

# రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం

**30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

**త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు**

**మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు**

**తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం**

**అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు- ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారని దుయ్యబట్టారు. ఆ ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్ కావడం దౌర్భాగ్యమని అన్నారు. లూజ్ సాయిల్, లూజ్ ఫౌండేషన్ మీద కాళేశ్వరాన్ని నిర్మించడం పెద్ద తప్పు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్‌రావును క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టి శీల పరీక్షను నిరూపించుకోవాలని పాల్వాయి హరీశ్ వ్యాఖ్యానించారు.కమిషన్ కె అంటే కాళేశ్వరం, కరెంటు కొనుగోళ్లు, కాకతీయ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చురకలంటించారు. శాసన సభలో నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికి లాబీలోకి వెళ్లి నిరసన తెలపడం సరికాదని ధ్వజమెత్తారు. సభ జరుగుతున్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని, లాబీల్లో ఫొటోలు తీసిన బిఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్షల్స్‌పై బిఆర్ఎస్ సభ్యులు దౌర్జన్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలతోనే బిఆర్ఎస్‌ను ప్రజలు అక్కడ కూర్చోబెట్టారని, బిఆర్ఎస్ నేత కవిత లిక్కర్ స్కామ్ చేయడంతోనే ఢిల్లీలో ప్రభుత్వం పోయిందని ఎద్దేవా చేశారు. సభలో బిఆర్ఎస్ కావాలని హంగామా చేసిందని, కావాలని లాబీల్లోకి వెళ్లి షో చేశారని దుయ్యబట్టారు.



# ఆర్థిక సహాయం చేసిన పగడాల సైదులు







**అక్షిత, తిరుమలగిరి (సాగర్) :**

తిరుమలగిరి సాగర్ మండల ప్రధాన కేంద్రము ఎస్సీ కాలనీకి చెందిన ఇరిగి శ్రీను తండ్రి వెంకటేశ్వర్లు మరణించారు. మృతుడు చాలా నిరుపేద మృతునికి ముగ్గురు ఆడపిల్లలు ఇట్టి విషయం ను ఇరిగి శ్రీను ప్రజా సేవకుడు"పగడాల సైదులు దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి మృతుని కుటుంబంను పరామర్శించి మృతుని భార్య ఇరిగి పీరమ్మకు ఆయన చేతుల మీదుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఆయన పేద ప్రజల , కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ ఆర్థిక సహాయం చేస్తూ వారి కుటుంబాలకు పెద్దన్నగా , ఆదుకుంటున్నాడు కార్యక్రమంలో ఆయన వెంట ఇరిగి శ్రీను , ఇరిగి సైదయ్య, ఇరిగి నాగయ్య , అనుముల అంజయ్య, ఇరిగి వెంకటయ్య , దండేం .శ్రీను, వంగూరి .పురుషోత్తం, పెదమా అంజయ్య, లింగాల గురువయ్య, లింగాల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు....

## కాలం తెచ్చిన కరువు కాదు ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు ఇది

### మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

బుధవారంచివ్వేంల మండలం మొగ్గయ్య గూడెం గ్రామం, తాండాలలో ఎండిన పంటలపొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడిన మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి,కాలం తెచ్చిన కరువు కాదు.ముమ్మాటికీ ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువే.రైతుల ఉసురు తీస్తూ. రాక్షసానందం పొందుతున్నరు. దోచుకోవడం.పంచుకోవడం. దాచుకోవడం.ఈమూడే కాంగ్రెస్ సిద్ధాంతాలు.పదేండ్లు ప్రశాంతంగా ఉన్న రైతాంగాన్ని.మళ్ళీ కన్నీళ్ల పాలుచేసిన పాపం కాంగ్రెస్ దే.పొట్టకొచ్చిన పంటలను నీళ్ళులేక పశువులకు అమ్ముకునే పరిస్థితొచ్చింది. ఏడాదిన్నర కాకముందే అన్నిరంగాల్లో ఇంత నిర్లక్ష్యమా.కాలేశ్వరం ప్రారంభించిన తర్వాత ఒక్క ఎకరంకూడాఎండిపోలేదు.కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత రెండుసార్లు యాసంగి పంటలుఎండిపోయినయ్.కాలేశ్వరం కాకుండా ఎస్సారెస్పీ నీళ్లే అయితే ఇప్పుడు పంటలు ఎందుకు ఎండుతున్నాయో మంత్రులు సమాధానం చెప్పాలి మళ్ళీ కాళేశ్వరం మాకు అప్పగిస్తే ఒక్కఎకరంఎండిపోకుండాచూస్తాం.ఎండిపోయిన పంట పొలాల గురించి రైతన్నల కష్టాల గురించి ఏఒక్క మంత్రి కూడా మాట్లాడకపోవడం సిగ్గుచేటుదావతుకు పోవడానికి ఎలికాప్టర్ దొరుకుతున్నాయి. కానీ ఎండిన పొలాలు పరిశీలించడానికి సమయం దొరకట్లేదు.ఎండిన పొలాలను రైతన్నల కష్టాలను ఎక్కిరించడానికి రేవంత్ జిల్లాకు వస్తున్నట్టుంది.రేవంత్, కాంగ్రెస్ చేసిన మోసానికి రైతన్నలు కన్నీళ్లు పెడుతున్నారు.వేలాది మంది రైతులు ఇబ్బందులు పడుతుంటే కనీసం ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు.కరోనా లాంటి కష్ట కాలంలో కూడా రైతాంగానికి చిన్న ఇబ్బంది కలగకుండా కెసిఆర్ నాయకత్వంలో అండగా నిలిచి ఆదుకున్నం.కెసిఆర్ 10000 ఇస్తే మేము 15000 ఇస్తామని ఆశపెట్టి మోసం చేసింద్రు.మంత్రులకు శాఖల గురించి అర్థం కాకపోతే కనీసం అధికారులను అడిగిన తెలుసుకుంటే మంచిది.కెసిఆర్ ముందుచూపుతో.అద్భుత ప్రణాళికతో రాష్ట్రాన్ని ప్రపంచానికే ఆదర్శంగా తీర్చిదిద్దిండు.మళ్లీ తెలంగాణలో ఆంధ్ర బానిసలుగా పాలన కొనసాగిస్తున్న దుస్థితి.కనీసం ఒక్క తడికైనా నీళ్లిస్తే కొంత మంది రైతులన్నా అప్పుల బారిన పడకుండా ఉంటారు.స్థానిక మంత్రి ఉత్తమ్ స్పందించి ఇంకోక్కతడికన్నా నీళ్లివ్వాలని కోరుతున్నా. ఈ యొక్క కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు జీవన్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా వచ్చిన ఎమ్మార్వో ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలానికి తహసిల్దారుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించినటువంటి ఎమ్మార్వో దివ్యను మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కాగిత శ్రీనాథ్ రెడ్డి,మండల ఆర్గనైజర్ జంగనీ రవి, కొమురవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు,సీనియర్ నాయకులు ముత్యం అంజయ్య గౌడ్,సార్ల లింగం,బొచ్చు ఎల్లయ్య యాదవ్,బి.గణేష్ గౌడ్,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీకాంత్ గౌడ్, వంగలినర్సింలు, పుట్ట నర్సింలు,నాయకులు లింగంపల్లి సుధాకర్, కంకణాల బిక్షపతి,చింతల పరశు రాములు,ములుగు బద్దిరాజు,పుట్ట రమేష్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్పందించిన జిల్లా వైద్యాధికారి...!

## మానవతా దృక్పథంతో... 1,33,200/- ఆర్థిక సహాయం...!!



**జనగామ, అక్షత ప్రతినిధి:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రఘునాథపల్లి, ఆరోగ్య ఉప కేంద్రం నిడిగొండ గ్రామములో పనిచేయుచున్న ఆశా కార్యకర్త మహేశ్వరి... ఇటీవల గుండె పోటుతో ఆకస్మిక మరణం చెందినా కుటుంబాన్ని... మానవతా దృక్పథం తో ఆర్థిక సహాయంతో ఆదుకోవడం జరిగినది. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు... ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రఘునాథపల్లి కేంద్ర సిబ్బంది, ఆశాలు స్పందించి 61,000/- రూపాయలు అలాగే జిల్లాలో పనిచేయుచున్న ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, డాక్టర్స్, ఆశా కార్యకర్తలు స్పందించి సుమారు 47,200/- రూపాయలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం తరపున 25,000/- రూపాయలు మొత్తము 1,33,200/- రూపాయలు కుటుంబ సభ్యులకు... జిల్లా కలెక్టర్ సమక్షములో మహేశ్వరి భర్త అయిన సి.హెచ్.యాదగిరి కి... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్, పింకేష్ కుమార్ అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) గార్ల చేతుల మీదుగా... డి ఎం అండ్ హెచ్ ఓ డా.కె.మల్లిఖార్జున్ రావు, జిలా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అందజేయడం జరిగింది. అలాగే కుటుంబాన్ని ఆదుకోవడం లో భాగంగా బిడ్డకు అవుట్ సోర్సింగ్ లేదా ఆశా కార్యకర్తగా నియమించుటకు ప్రభుత్వానికి సిఫార్స్ చేస్తానని కలెక్టర్... హామీ ఇవ్వడం జరిగినది. మానవతా దృక్పథం తో స్పందించిన జిల్లా సిబ్బందికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అభినందనలు తెలిపారు.

# ఎం.ఆర్.వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లిలో చలివెంద్ర కేంద్రాలు ఏర్పాటు..

**అక్షిత ప్రతినిధి :**




ఎం.ఆర్. వై ఫౌండేషన్ సౌజన్యంతో హనుమాన్ టెంపుల్ మసీద్ బండ దగ్గర, గుల్మోహర్ చౌరస్తా రోడ్ మరియు లింగంపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ శేరిలింగంపల్లి 106 డివిజన్ సేవా కార్యక్రమాలు రంభమైయ్యాయి ఈ కార్యక్రమం ద్వారా ప్రయాణికులు, రోడ్డుపక్క కార్మికులు మరియు సామాన్య ప్రజలకు తాజా త్రాగునీరు అందిస్తున్నాము. ఈ సందర్భంగా ఏం ఆర్ వై ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ మరబోయిన రవి యాదవ్ రిబ్బన్ కట్ చేసి ఈ చలివెంద్రం సేవను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వేసవి వేడిలో ప్రతి ఒక్కరూ తాజా నీటితో తమ దాహాన్ని తీర్చుకోవాలనేది మా ఫౌండేషన్ లక్ష్యం. ఇదే మా సామాజిక బాధ్యత" అని ఆయన తెలిపారు.మా ఫౌండేషన్ ఒక లక్ష్యం పేదప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉండడమే నా ఫౌండేషన్ యొక్క ప్రథమ లక్ష్యం మా ఎం.ఆర్. వై సంస్థ ద్వారా ప్రజలకు ఇంకెన్నో మంచి పనులతో మందు కొచ్చి పేదవాడు అని లేకుండా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రంలో కె.ఎన్. రాములు, డాక్టర్.రవికుమార్, గద్దం శ్రీనివాస్, కొండగల్ శ్రీనివాస్, స్వామినాథ్, కె. వెంకటాచారి, రామ దేవి, ఆశ మరోజు, స్వరూప, సుజాత, అనిత రట్టి , దివ్య , బుయ్య మలేష్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, గంగాధర్ గౌడ్, సత్యనాధ్ గౌడ్, మున్నా , సురేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, విష్ణువర్ధన్ చర్య, మహేష్, సంపత్ యాదవ్, గడ్డ మహేష్, అనిల్ యాదవ్, మహేష్ యాదవ్, ఎం. సాయి, ప్రవీణ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఎంకటేష్ యాదవ్, మహేష్ స్థానిక ప్రజలు, సామాజిక సేవకులు మరియు ఫౌండేషన్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు.

# డిగ్రీ, పిజి కళాశాల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

### సబ్ కలెక్టరేట్ లో వినతిపత్రం ఇచ్చిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం

**మిర్యాలగూడ, మార్చి 26 అక్షిత ప్రతినిధి :**

ఫీజు రీ ఇంబర్స్ మెంట్ నిధులు డిగ్రీ, పీజీ కళశాలలకు వెంటనే విడుదల చేయాలని స్థానిక సబ్ కలెక్టరేట్ కార్యాలయ పాలన అధికారి శ్రీనివాస్ శర్మకు బుధవారం సమర్పించిన వినతిపత్రంలో మహాత్మ గాంధీ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య సంఘం నేతలు కోరారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చెల్లించు ఫీజుల ద్వారా మాత్రమే నడుపబడుతున్న డిగ్రీ కళాశాలలకు గత 4 సంవత్సరాల ఆర్టీఎఫ్, ఎంటీఎఫ్ చెల్లించకపోవడం వలన, చాలా మంది పేద విద్యార్థులు యాజమాన్యాలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పేద, మధ్య తరగతి పట్టుభద్రులైన నిరుద్యోగ యువత స్థాపించుకున్న డిగ్రీ కళాశాలలో విద్యార్థుల దగ్గర నుండి ఎటువంటి ఫీజులు వసూలు చేయవద్దని, విద్యార్థుల ఫీజు, ఆర్టీఎఫ్ ద్వారా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పడం జరిగింది. దానిని అనుసరించి విద్యార్థులకు ఉత్తమ బోధన గావిస్తూ అప్పులు చేసి, ఆస్తులను అమ్మి తాము బ్రతుకుతూ తమతో పాటుగా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న యాజమాన్యాలు విద్యార్థులకు విద్యాబోధన గావిస్తూ విద్యా సంవత్సరం పూర్తయినప్పటికి ప్రభుత్వం ఆర్టీఎఫ్ ఎంటీఎఫ్ లు చెల్లించకపోవడం వలన అనేక మంది విద్యార్థులు, యాజమాన్యాలు ఇబ్బందులకు గురవుతన్నారన్నారు. విద్యార్థులకు ఎంటీఎఫ్ రాకపోవడం వలన, అధికంగా ఉన్న పరీక్ష ఫీజులను చెల్లించలేక విద్యను మధ్యలోనే వదిలి వేస్తున్నారన్నారు.భవన యజమానుల అద్దె వేధింపులు, ఉద్యోగుల జీతాల కొరకై ఒత్తిడి వారి సహాయ నిరాకరణ ఇవే కాకుండ రోజువారి ఖర్చులకు కూడా ఎంతో కష్టపడాల్సిన పరిస్థితులను కళాశాల యాజమాన్యాల వంతయిందన్నారు.యాజమాన్యాలు ఆర్థిక భారంతో, అప్పుల బాధతో కళాశాలలు నిర్వహించలేని పరిస్థితి నెలకొన్నద న్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఆర్టీఎఫ్, ఎంటీఎఫ్ బకాయిలు . వెంటనే విడుదల చేయించి కళాశాలల మనుగడ కొనసాగేలా ప్రయత్నం చేయగలరని కోరారు.కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల ఉపాధ్యక్షుడు మెండు వెంకటరెడ్డి, తెడ్ల ధనుంజయ, కోలా శ్రీనివాస్, దామర శ్రీనాథ్, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గా షేక్ అస్లాం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజక వర్గం కి చెందిన ప్రముఖ మైనారిటీ నాయకుడు షేక్ అస్లాం భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ చేతుల మీదుగా శేరిలింగంపల్లి పార్టీ ఇంచార్జ్ గా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం షేక్ ఇస్లాం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గా నియమించినందుకు సోదరులు వనం మహేందర్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీని బలోపేతం చేయడానికి యువత భాగస్వామ్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేస్తాం అని తెలిపారు. అలాగే సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్నా తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు ఎండీ రఫీక్, వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్, ఆజం అలీ, అఖిల్, సాజిత్, శ్రీనివాస్, జంగిర్ తదితరులు పాల్గొనీ అస్లాం కి శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం పై సి. బి. ఐ. విచారణ జరపాలి



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

బుధవారం సూర్యాపేట మన్నా చర్చ్ లో సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్ అధ్యక్షణ జరిగిన పాస్టర్స్ సమావేశంలో గౌరవ అధ్యక్షులు బిషప్ సాల్మన్ రాజు,రెవ. హాజర్య మిట్టగడప మరియు తెలంగాణా రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరుగు సంసోన్, ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ నల్ల బ్యార్జిలతో నిరసన తెలుపుతూ మంగళవారం రోజు ఉదయ కాలంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ నాయకులను విజయవాడ రాజమండ్రి హైవే ప్రక్కన హత్య చేసి యాక్సిడెంట్ గా చిత్రికరించిన ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షంచాలని, లేదా సుప్రీంమ్ కోర్టు కు వెళ్లి న్యాయపోరాటం చేస్తామని,ఈ కేసు పై ఇప్పటికి అధికారులు స్పందించక పోవడంపట్ల,పలుఅ నుమానాలురేకే తుతున్నాయని,వెంటనే ఈ కేసును సి.బి. ఐ.విచారణ చెపట్టాలని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు రెవ. మేసా దేవసహాయంలుమాట్లాడుతూ ప్రవీణ్ పగడాల క్రైస్తవ సమాజం కొరకు అలుపెరుగని పోరాటం చేసిన దైవజనుడనీ, వారి మరణ వార్త వినగానే హృదయంలో చాలా బాధ కలిగిందనీ తెలుగు రెండు రాష్ట్రాలలో క్రైస్తవ సమాజం దైవ సేవకుల పక్షమున నిలబడి పోరాడిన గొప్ప యోధుడు దేవుడు తనకుఇచ్చినవాక్చాతుర్యంతో అనేక టీవీ ఛానల్లో మరియు యూట్యూబ్ ఛానల్ లో క్రైస్తవుల పక్షాన డిబేట్ లో సత్యం గూర్చి పోరాడిన గొప్ప యోధుడు అనీ ,ఇది యాక్సిడెంట్ మరణం కాదని, అతనిని హత్య చేశారానీ వెంటనే ఆంధ్రప్రదేశ్ పోలీసు వారు సమగ్ర విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలనీ డిమాండ్, చేస్తూన్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ బొక్క ఏలీయా రాజు, బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్, తలకప్పల దయాకర్, ఉటుకూరి రాజు, పంది మార్క్, బోడ లూకా, రమేష్, యహెూన్ పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో కోతి రాములు ఉన్నారు..

### సందర్భం వచ్చినప్పుడు కోతి రాముడు ఎవరో చెబుతా..

### లీకులంటే వారికి ఇష్టం.. లీకు అలవాటు వాళ్లకుంది..

### ఎమ్మెల్యే వేముల వీరేశం హాట్ కామెంట్స్

**ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో**

రాములు ఉన్నారని కోతికి కొబ్బరి చిప్ప దొరికితే గోకానాక అన్నట్లుగా వాళ్ళ వ్యవహారం ఉందని ఎమ్మెల్యే వేముల వీరేశం మండిపడ్డారు. సందర్భం వచ్చినప్పుడు ఆ కోతి రాముడు ఎవరు చెబుతానన్నారు. అది అసలే కోతి ఇంకేముంది కళ్ళు తాగిన కోతుల ఇష్టా రీతిలో మాట్లాడుతుందని వారికి తగిన బుద్ధి తప్పదని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మీడియాతో జరిగిన చిట్ చాట్ లో బుధవారం ఉదయం ఈ విధంగా మాట్లాడారు.దళితులు అంటే వారికి ఈర్ష్య. లీకుల అలవాటు వారికి ఉందని గతంలో వాళ్ళు లీకులు చేసి బయటపడ్డ విషయం అందరికీ తెలుసు అన్నారు పల్లి బఠానీలకు అమ్ముకున్నారని హెద్దేవా చేశారు. చదువు విలువ మాకు తెలుసని మేము అటువంటి పొరపాటు చేయలేదని దమ్ముంటే మాతో డైరెక్ట్ గా ఎదుర్కోవాలన్నారు. అనవసరంగా నా పేరు తీస్తే దళిత సమాజం ఏమనుకుంటుందోనన్న భయం వారికి ఉంది అందుకే ఆకాశరాముల ఉత్తరాలకు స్పందిస్తున్నారని ఆరోపించారు. ఏదో ఉత్తరాలు బయటకు వస్తే నేను బయటకు వస్తానని వారి ఉద్దేశం అన్నారు. పరీక్ష నిర్వహణకు ఒక సిస్టం ఉంటుందని ఆ సిస్టం అడిగితే అసలు విషయాలు బయటకు వస్తాయన్నారు. నన్ను గెలకొద్దు గెలిపించుకోవద్దని హెచ్చరించారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# న్యాయవ్యవస్థలో అన్యాయం!



ప్రస్తుత భారత న్యాయవ్యవస్థలో సమాజంలోని వివిధ సమస్యలు ఉదాహరణకు, కులం, మతం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, స్త్రీలోలత్వం వంటి రుగ్మతలు ప్రతిఫలిస్తున్నాయి. సమాజంలో ఉన్న అవలక్షణాలు న్యాయవ్యవస్థలో కూడా కనిపిస్తున్నాయి. అయితే, సమాజంలో ఉన్న నిజాయితీపరులు, మంచి వ్యక్తులు న్యాయవ్యవస్థలో కూడా ఉన్నారు. న్యాయమూర్తులు మన సమాజం నుంచే వస్తున్నారుజీ వారు ఆకాశం నుంచి ఊడిపడటం లేదు. కాబట్టి, వారికి మనం ఇచ్చే న్యాయమూర్తి అనే గౌరవాన్ని వారు నిలబెట్టుకోవాలి. అయితే, కొందరి వల్ల న్యాయవ్యవస్థకు చెడ్డ పేరు వస్తున్నది.కోర్టులను ఆశ్రయించే క్లయింట్లు కూడా న్యాయవాదిని నియమించుకునే ముందు జడ్జిలను ఆ న్యాయవాది ప్రభావితం చేయగలడా లేదా అని పరిశీలిస్తున్నారు. ఇది న్యాయవాదికి ఒక అదనపు అర్హతగా మారింది. నీతివంతంగా పనిచేసే న్యాయమూర్తులను కూడా అవినీతి పరులుగా పేర్కొంటూ, తమ క్లయింట్ నుంచి జడ్జిని ప్రభావితం చేయాలని డబ్బులు తీసుకునే న్యాయవాదులూ ఉన్నారు. దీనివల్ల న్యాయవ్యవస్థపై చాలామందికి దురభిప్రాయం ఏర్పడుతున్నది. అవినీతికి పాల్పడే న్యాయమూర్తుల వల్ల రాజ్యాంగం కల్పించిన రక్షణలు దుర్వినియోగమవుతున్నాయి. ఎవరైనా వారు చేసే తప్పులను ఎత్తిచూపితే,'కంటెంప్ట్ ఆఫ్ కోర్టు' అనే రక్షణ చట్రం వారికుంది. ఇది తొలగించాలి. జడ్జిలు తప్పు చేస్తే ప్రశ్నించే హక్కుండాలి. 'ఆల్ ఇండియా జ్యుడీషియల్ సర్వీసెస్' వెంటనే ఏర్పాటుచేయాలి. జడ్జిలు తమ సంతానాన్ని, దగ్గరి బంధువులను జడ్జిలుగా నియమించుకునే విధంగా ప్రస్తుతం ఉన్న కొలీజియం వ్యవస్థను రద్దు చేయాలి.ఇక్కడ ఒక సంఘటనను గుర్తుచేస్తున్నాను. హైదరాబాద్‌లోని మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టులో ఒకటవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జిగా పనిచేసిన ఒక వ్యక్తి, ఎన్డీపీఎస్ కేసులో ఒక బాధితునికి (నేరం రుజువు కాలేదు) బెయిల్ మంజూరు చేయడానికి రూ.7.5 లక్షల లంచం తీసుకున్నాడు. సదరు జడ్జిపై నేను ఫిర్యాదు చేయగా హైకోర్టు విచారణ జరిపి సదరు జడ్జిని అరెస్టు చేయించి, జైలుకు పంపింది. 55 రోజుల జైలు జీవితం గడిపిన సదరు జడ్జి, ఆ తర్వాత ఉద్యోగం నుంచి తొలగించబడినాడు.

ఇంకా విషాద విషయం ఏమంటే.. ఆ ఎన్డీపీఎస్ కేసులో అరెస్టు చేయబడిన బాధితుడు అసలు నేరమే చేయలేదు, ఆ బాధితుడి నుంచి స్వాధీనం చేసుకున్న పౌడర్ ఎన్డీపీఎస్ పదార్థమే కాదు. పాపం, ఆ బాధితుడు ఎం.టెక్. చదువుతున్న పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వ్యక్తి. చేయని తప్పునకు జైలుకు వెళ్తే, ఆయనకు బెయిల్ రావడాని కోసం అతని తల్లి తన బంగారం తాకట్టు పెట్టింది.60 రోజుల జైలు జీవితాన్ని అనుభవించిన బాధితుడి తల్లి జడ్జికి రూ.7.5 లక్షల లంచం ఇచ్చి బెయిల్ మీద తన కొడుకును విడుదల చేయించుకున్నది. తప్పుడు కేసులో అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు, ఆ అవినీతి జడ్జి కారణంగా పేద బ్రాహ్మణ యువకుడి కుటుంబసభ్యులు ఎంతో మానసిక క్షోభను అనుభవించారు. అతను అన్యాయంగా గడిపిన జైలు జీవితాన్ని ఎలా పరిహరించగలరు? అందుకే, ఆ బాధ్యులైన ఎక్సైజ్ పోలీసులపై 'మాలీషియస్ ప్రాసిక్యూషన్' కేసు వేయాలని నేను వారికి సలహా ఇచ్చాను. కానీ, వారు భయపడి ఒప్పుకోలేదు. ఆ జడ్జిని, అందులో పాల్గొన్నవారిని అరెస్ట్ చేసి కోర్టు ముందు నిలబెట్టింది నాటి అవినీతి నిరోధక బ్యూరోలో పనిచేసిన పోలీసు అధికారి ఎమ్.రమణ కుమార్.చివరగా, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి మన వంతు బాధ్యతను మనం నిర్వహిద్దాం. ఎందుకంటే, న్యాయవ్యవస్థలో అవినీతి కొనసాగితే, సమాజంలో అరాచకం వస్తుంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, %ూశ్రీశ్రీ ×అఒఖు జీబఒఅఎఖుశ్రీ ూవతీజఅఎవ –ూ×జీూ% స్థాపన ఒక సముచిత మార్గంగా పరిగణించబడుతున్నది. %ూ×జీూ% ద్వారా జిల్లా న్యాయమూర్తుల నియామకంలో పారదర్శకతను పెంచి, న్యాయవ్యవస్థలో నైపుణ్యంతో కూడిన వ్యక్తులను ప్రవేశపెట్టవచ్చు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించడంలోనూ ఇది సహాయపడుతుంది. అయితే, %ూ×జీూ% స్థాపనపై విభిన్న అభిప్రాయాలున్నాయి. కొన్ని రాష్ట్రాలు, ఉన్నత న్యాయస్థానాలు తమ స్వయం నియంత్రణ హక్కులను పరిరక్షించుకోవడానికి ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఉన్నాయి. దీనితో, %ూ×జీూ% స్థాపనపై ఇప్పటికీ స్పష్టమైన ఏకాభిప్రాయం లేదు.న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతిని తగ్గించడానికి, న్యాయమూర్తుల నియామకంలో పారదర్శకత, సమర్థత, సమానత్వం అవసరం. %ూ×జీూ% వంటి సంస్కరణలు ఈ లక్ష్యాలను సాధించడంలో సహాయపడుతాయి. అదనంగా, న్యాయవ్యవస్థలో స్వీయ నియంత్రణ విధానాలను పునఃపరిశీలించి, అవినీతి ఆరోపణలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించవచ్చు. మొత్తంగా న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి మనమందరం బాధ్యత వహించాలి. అవినీతి, పక్షపాతం వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు సంస్కరణలను ప్రోత్సహించి, న్యాయవ్యవస్థలో న్యాయం, సమానత్వాన్ని స్థాపించడానికి కృషిచేయాలి. ప్రస్తుత కాల పరిస్థితుల్లో నిజాయితీగా పనిచేయడం అంత సులువు కాదు. వారిని అత్యంత ఆత్మీయతతో గౌరవిద్దాం. భారత న్యాయవ్యవస్థ వర్ధిల్లాలి.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**




ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.గురువారం నర్సంపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎల్ఆర్ఎస్ క్రింద క్రమబద్ధీకరణకు చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు, లే అవుట్ల క్రమబద్ధీకరణ ఈ నెల 31 తో ముగుస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా ప్లాట్ల క్రమబద్దీకరణకు వచ్చిన దరకాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొగా అధికారులు బాగా స్పందిస్తున్నారని వారు తెలిపారు.నర్సంపేట మునిసిపల్ పరిధిలో 5732 మంది దరకాస్తూ చేసుకోగా 2271 క్రమబద్ధీకరణకు మంజూరు చేయగా, 293 మంది ఫీజు చెల్లించారని, 186 మందికి క్రమబద్దీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సదావకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంధ్య, టి పి ఓ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణారెడ్డి ని కలిసిన బొడ్డు ప్రవీణ్...

జనగామ, అక్షిత ప్రతినిధి:



ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నితుడు, మాజీ ప్రభుత్వ సలహాదారుడు సంజన రామకృష్ణారెడ్డిని విజయవాడ తాడేపల్లి లోని వైయస్ రెడ్డి నివాసం తెలంగాణ రాష్ట్ర వైఎస్సార్ జగన్ మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్ కలవడం జరిగినది. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వైఎస్ జగన్ కోసం తెలంగాణ రాష్ట్రంలో 15 సంవత్సరాలుగా పార్టీ కొరకు చేసిన కార్యక్రమాలు వివరించడం జరిగింది . ఈ సందర్భంగా వారు జగనన్న మీకు సపోర్టు మీకు ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పడం జరిగినది. గురువారం రోజున జగన్ మోహన్ రెడ్డి అపాయింట్మెంట్ ఉందని, వారిని కలిసి తెలంగాణ రాష్ట్రంలోవైఎస్ఆర్ అభిమానుల గురించి, వైఎస్ఆర్ పార్టీ గురించి వివరంగా వివరించడం జరుగుతుందని తెలిపారు.

## ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సూర్యాపేట ఆర్టీసీ కొత్త బస్టాండ్లో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనానికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తన సొంత నిధులు రూ 20లక్షలు కేటాయించి 2023 ఆగస్టులో శంఖుస్థాపన చేశారని తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో భవన నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిందని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సుంకరి శ్రీనివాస్, బెల్లి నర్సయ్యలు అన్నారు. బుధవారం సూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్లో నిలిచిపోయిన భవన నిర్మాణాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. ఈ విషయమై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కి విన్నవించగా వెంటనే భవన నిర్మాణం పూర్తి చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. భవన కాంట్రాక్టరు నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నాడని ఆయనను టెర్మినేట్ చేసి మరో కాంట్రాక్టర్కు పనులు అప్పగించాలని తెలుపగా ఆర్టీసీ అధికారులు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. భవన నిర్మాణంకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయిస్తానని తనవంతు సహకారం అందిస్తానని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి హామీ ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. అధికారులు వెంటనే ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈదుల శంకరయ్య, ఎన్.చిన్న సైదులు, ఎం.డి.పాషా, బత్తుల దశరథ, గడ్డం క్రుపాకర్రెడ్డి, ఎం.డి.ఖదీర్, వీరయ్య, నందిపాటి నర్సయ్య, జంగం ప్రభాకర్, గోలి కేశవరెడ్డి, కర్ర భిక్షంరెడ్డిలు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డి.ఎ.ఒ సరోజకి వినతిపత్రం

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**

దేవరకొండ మండలంలోని అన్ని గ్రామాలలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని నిరుపేదలకు ఇండ్ల స్థలాల కొనుగోలు చేసి అర్హులైన వారికీ పంపిణీ చేయాలనీ సీపీఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం ప్రజా పోరు లో భాగంగా మండలం లో అనేక గ్రామాలలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్య ల యాత్ర లు నిర్వహించారు.పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో నిరుపేదలను గుర్తించి వారికి లబ్ది చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఎన్నికల ముందు ఆర్భాటంగా పట్టాలు పంపిణీ చేసి తర్వాత పూర్తిగా విస్మరించారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఓ.యాదగిరి, బిజిలి లింగయ్య,పాతబోయిన జ్యోతి, నల్ల శ్రీను, ఎండి. రహీం, బుడిగ వెంకటేష్, ఎండి షేక్ ఇక్బాల్ వలి, ముగ్గురి నరసింహ, కంబాలపల్లి వెంకటయ్య నాగరాజు, సైదయ్య, గీత, మంజుల, వినోదు తదితరులు పాల్గొన్నారు.



## నేటి ధర్నాను జయప్రదం చేయండి...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణంలో ఉన్న ప్రజా సమస్యలు పెన్షన్ రేషన్ కార్డ్ సమస్యను పరిష్కరించాలని... జనగామ ఆర్డీవో కార్యాలయం ముందు గురువారం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం అధ్యక్ష వహించగా... ముఖ్య అతిథులుగా సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ... టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక రేషన్ కార్డు కొత్త పెన్షన్లు ఇవ్వలేదు..? కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు పెన్షన్లు ఇస్తానని చెప్పి సంవత్సరం అయిపోతున్న ఒక్క కొత్త పెన్షన్ విధవరాలు పెన్షన్ వికలాంగుల పెన్షన్ వృద్ధాప్య పెన్షన్ బీడీ కార్మికుల పెన్షన్ గీతాలు పెన్షన్ పద్మశాలి పెన్షన్స్ ఒంటరి మహిళ పెన్షన్ ఒక్కటి కూడా ఇవ్వలేదు... జనగాపట్నంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు... కాబట్టి జనగామ పట్టణంలో ఉన్న రేషన్ కార్డు లేని వారు పెన్షన్స్ రానివారు ఆర్డీవో కార్యాలయానికి రేపు 11:00 గంటలకు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య, బూడిద ప్రశాంత్, మంగ వీరయ్య, నాయకులు గుండె మల్లేష్, మేడ ఆనందం, మల్లేష్, రాజ్, పూజారి ఎల్లయ్య, జయ, పాము బిక్షపతి, బూడిద సంపత్, రాజు, సుధాకర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# తొలి మ్యాచ్‌లో నిరాశ పర్చిన మ్యాక్స్ వెల్

**అక్షిత ప్రతినిధి :**

కోట్లాది రూపాయలు పెట్టి కొన్న ఆస్ట్రేలియాకు చెందిన గ్లెన్ మ్యాక్స్ వెల్ తొలి మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ తరపున నిరాశ జనక ప్రదర్శన చేశాడు. గోల్డెన్ డక్ తో అభిమానులను ఉస్సూరుమనిపించాడు. గత సీజన్ లో ఘోరంగా విఫలమై రెప్యుటేషన్ కొల్పోయిన మ్యాక్సీ.. ఈ సీజన్ లో శుభారంభం చేస్తాడనుకుంటే ఫ్లాప్ షో కొనసాగించాడు. సాయి రవికిశోర్ బౌలింగ్ లో తను ఆడిన తొలి బంతినే రివర్స్ స్వీప్ కు ప్రయత్నించి, వికెట్ల ముందు దొరికిపోయాడు. దీంతో గోల్డెన్ డకౌట్ అయ్యాడు. నిజానికి రివ్యూ చేస్తే తను బతికి పోయేవాడే, కానీ శ్రేయస్ సూచన్ తో నేరుగా పెవిలియన్ వైపు వెళ్లిపోయాడు. దీంతో ఐపీఎల్లో ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టోర్నీలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ప్లేయర్ గా నిలిచాడు. 130 ఇన్నింగ్స్ ఆడిన మ్యాడ్ మ్యాక్స్.. తాజాది కలిపి 19వ సారి డకౌట్ అయ్యాడు. దీంతో ఈ లిస్టులో అందరికంటే ముందు నిలిచాడు. భారత స్టార్ రోహిత్ శర్మ (234 ఇన్నింగ్స్ లో 18), దినేశ్ కార్తీక్ (253 ఇన్నింగ్స్ లో 18), పీయూష్ చావ్లా (92 ఇన్నింగ్స్ లో 16), సునీల్ నరైన్ (111 ఇన్నింగ్స్ లో 16) తర్వాతి స్థానాల్లో నిలిచారు. గతంతో విధ్వంసకరంగా ఆడుతాడని పదుల కోట్లలో తనను కొనుగోలు చేసిన ఫ్రాంచైజీలు.. 2024 సీజన్ ఫ్లాఫ్ షోతో అంతగా తనపై ఆసక్తి చూపించలేదు. దీంతో పంజాబ్ 4.2 కోట్లతో మ్యాక్సీని సొంతం చేసుకుంది. గతంలో కూడా పంజాబ్ తరపున మ్యాక్సీ ఆడాడు. మంగళవారం జరిగిన మ్యాచ్ లో ఆతిథ్య గుజరాత్ జెయింట్స్ పై పంజాబ్ కింగ్స్ 11 పరుగులతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ చివరి దశలో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగిన బౌలర్ విజయ్ కుమార్ వైశాక్ మ్యాచ్ ను పూర్తిగా టర్న్ చేశాడు. ఆఫ్ సైడ్ వైడ్ యార్కర్ ను టార్గెట్ చేసుకుని పదే పదే బంతులు విసురుతూ, గుజరాత్ బ్యాటర్లను అసహనానికి గురి చేశాడు. దీంతో పరుగుల రాక మందగించడంతో పంజాబ్ మ్యాచ్ లోకి వచ్చింది. తను వేసిన ఫస్ట్ రెండు ఓవర్లలో కేవలం 10 పరుగులు మాత్రమే ఇచ్చి సత్తా చాటాడు. దీంతో ఓడిపోతుందనుకున్న పంజాబ్ మ్యాచ్ ను గెలిచింది. టోర్నీలో చాలాకాలం నుంచి ఆడుతున్నప్పటికీ, సెంచరీ చేయలేదు. 17వ ఓవర్లోనే 90లోకి ప్రవేశించిన శ్రేయస్.. నిస్వార్ధపూరిత బ్యాటింగ్ తో జట్టు గెలుపునకు కృషి చేశాడు. అతను కనుక సెంచరీ కోసం చూసి, కొన్ని బంతులు వేస్ట్ చేసినట్లయితే, పంజాబ్ 243 పరుగులు చేసి ఉండకపోయేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తన తొలి ఐపీఎల్ సెంచరీని జట్టు కోసం త్యాగం చేసి శ్రేయస్ ను పొగుడుతున్నారు. ఏదేమైనా శ్రేయస్ నిజమైన కెప్టెన్స్ ఇన్నింగ్స్ ఆడాడని ప్రశంసిస్తున్నారు. ఈ విజయంతో ఈ సీజన్ లో వరుసగా నమోదైన మూడు ఆతిథ్య జట్ల విజయాల పరంపరకు బ్రేక్ వేసింది. పర్యాటక జట్టుగా గుజరాత్ లో ఆడిన పంజాబ్.. అక్కడ విజయం సాధించింది.



## సన్ రైజర్స్ తో మ్యాచ్ లో అందుబాటులో అవేశ్

**అక్షిత ప్రతినిధి :**

లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కు శుభవార్త. ఆ జట్టు స్టార్ పేసర్ అవేశ్ ఖాన్ తిరిగి జట్టులోకి చేరనున్నాడు. మోకాలి నొప్పితో బాధపడుతున్న అవేశ్.. తాజాగా బీసీసీఐ నిర్వహించిన ఫిట్ నెస్ టెస్టులో పాస్ అయినట్లు తెలుస్తోంది. దీంతో అతడిని ఐపీఎల్లో ఆడటానికి అనుమతి లభించింది. నికార్సైన బౌలర్లు లేక వెలవెలబోతున్న లక్నోకు తాజాగా అవేశ్ తిరిగి రావడం చాలా పెద్ద ప్లస్ పాయింట్. ఐపీఎల్లో ఆడిన విశేష అనుభవం అతని సొంతం. ఇక జాతీయ జట్టు తరపున గత నవంబర్ లో ను బరిలోకి దిగాడు. సౌతాఫ్రికా పర్యటనలో తను ఆడాడు. ఆ తర్వాత గాయంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలోనే రంజీ ట్రోఫీలో మధ్యప్రదేశ్ ఆడిన చివరి మ్యాచ్ కు కూడా తను దూరమయ్యాడు. కుడి మోకాలిలో గాయం తిరగ బెట్టడంతో తను క్రికెట్ కు కొంతకాలంగా దూరమయ్యాడు. ప్రస్తుతం తను తిరిగి రావడంతో లక్నో ఊపిరి పీల్చుకున్నట్లు అయింది. మెగావేలంలో లక్నో పిక్ చేసిన చాలామంది ఆటగాళ్లు గాయాలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా బౌలర్లు దూరం కావడం పెద్ద మైనస్ పాయింట్ గా మారింది. స్పీడ్ స్టర్ మయాంక్ యాదవ్ మోకాలి గాయంతో బాధ పడుతూ చాలాకాలంగా క్రికెట్ దూరమయ్యాడు. ఈక్రమంలోనే అతనికి కాలి బొటనవేలికి గాయం అయింది. మరో పేసర్ ఆకాశ్ దీప్ ఆస్ట్రేలియా పర్యటనలో గాయపడ్డాడు. వెన్నునొప్పితో సతమతమవుతున్న అతడు, ఇంకా కోలుకోలేదు. మరో పేసర్ మోసిన్ ఖాన్ మోకాలి గాయంతో ఏకంగా ఐపీఎల్ కే దూరమయ్యాడు. అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్ ని రీప్లేస్ మెంట్ గా టీమ్ యాజమాన్యం తీసుకుంది. ఇక ఐపీఎల్ ఈ సీజన్ లో లక్నో తొలి మ్యాచ్ లో ఓడిపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో వికెట్ తేడాతో పరాజయం పాలైంది. 209 పరుగుల భారీ స్కోరు చేసినప్పటికీ, లక్కు కలిసి రాక ఓడిపోయింది. తమ జట్టులో సరిపడనన్ని బౌలింగ్ వనరులు లేకపోవడంతో ఓటమి చెందామని జట్టు సహాయక కోచ్ లాన్స్ క్లూజనర్ వ్యాఖ్యానించాడు. అవేశ్ రావడంతో జట్టు బౌలింగ్ లైనప్ కాస్త గాడిన పడుతుందని, రీప్లేస్ మెంట్ గా వచ్చిన శార్దూల్ ఆకట్టుకున్నాడని ప్రశంసించాడు. ఢిల్లీపై రెండు వికెట్లతో తను రాణించాడని పేర్కొన్నాడు.

## జట్టులో చోటు దక్కలేదని తెలిసి ఎంతో బాధపడ్డా

### స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్

**అక్షిత ప్రతినిధి :**

2025 ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు దక్కకపోవడంపై స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ తొలిసారి స్పందించాడు. జట్టులో చోటు దక్కలేదని తెలిసి ఎంతో బాధ పడినట్లు పేర్కొన్నాడు. అది జీర్ణించుకోవడం చాలా కష్టం అయ్యిందని తెలిపాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, మేనేజ్?మెంట్ జట్టుకు ఏది మంచిదో అదే ఆలోచిస్తారని అన్నాడు. మంగళవారం గుజరాత్?– పంజాబ్ మ్యాచ్?కు ముందు సిరాజ్ ఈ కామెంట్స్? చేశాడు. 'ఇంటర్నేషనల్ ప్లేయర్లు అన్ని ఐసీసీ టోర్నమెంట్?ల్లో ఆడాలని అనుకుంటారు. నేను కూడా అలానే అనుకుంటా. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాలేదని తెలిశాక చాలా బాధపడ్డా. అది జీర్ణించుకోలేకపోయాను. కానీ, రోహిత్ భాయ్ జట్టుకు ఏది ఉత్తమమో అదే చేస్తాడు. అతడికి చాలా అనుభవం ఉంది. దుబాయ్ పిచ్?లపై పేసర్ల ప్రభావం తక్కువగా ఉంటుందని అతడికి తెలుసు. అందుకే కెప్టెన్?గా స్పిన్నర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. ఏదైతే నేం ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచాం. అది సంతోషం' అని సిరాజ్ అన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ– ఐపీఎల్ మధ్యలో బ్రేక్ తనకు ప్రాక్టీస్ చేసుకునేందుకు ఉపయోగపడిందని అన్నాడు. 'కొంతకాలంగా నేను బ్రేక్ లేకుండా క్రికెట్ ఆడుతున్నా. అయితే మ్యాచ్?ల్లో ఆడుతున్నప్పుడు మన తప్పులను తెలుసుకోలేము. అందుకే ఈ బ్రేక్?ను వాడుకున్నా. ఫిట్?నెస్?, ప్రాక్టీస్?పై దృష్టి పెట్టాను' అని పేర్కొన్నాడు. అయితే భారత్ తమ మ్యాచ్?లు ఆడే దుబాయ్? పిచ్?లు స్పిన్నర్లకు అనుకూలం అని మేనేజ్?మెంట్ భావించింది. అందుకే ఈ టోర్నీకి జట్టులో ఐదుగురు స్పిన్నర్లకు చోటు కల్పించింది. దీంతో సిరాజ్?ను పక్కనపెట్టాల్సి వచ్చిందని రోహత్ అప్పుడే క్లారిటీ ఇచ్చాడు. కాగా, 2023 వన్డే, 2024 టీ20 వరల్డ్?కప్? టోర్నీల్లో మాత్రం సిరాజ్?కు చోటు దక్కింది.

# గోల్డ్ బాండ్ల గుదిబండ!

**కేంద్రం అవగాహనా లోపం ఫలితం**

**బంగారం ధర అంచనాలో వైఫల్యం**

**గుదిబండగా సావరిన్ గోల్డ్ బాండ్స్**

**ఖజానాపై 1.12 లక్షల కోట్ల భారం**

**రిస్క్‌లో రిజర్వ్ బ్యాంక్ హామీ**

**అక్షిత ప్రతినిధి :**

దేశంలోకి పెరుగుతున్న బంగారం దిగుమతులకు కళ్లెం వేయడానికి, భౌతికంగా పసిడి కొనుగోళ్లకు చెక్‌పెట్టి.. పెట్టుబడులకు ఊతమివ్వడానికి మోదీ సర్కారు గొప్పగా తెచ్చిన పథకం సావరిన్ గోల్డ్ బాండ్లు భారీ వైఫల్యమేనా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం మెడకు గుదిబండలాగే తయారైయ్యాయి మరి. ఎస్‌జీబీలతో ఏకంగా ఖజానాపై రూ.1.12 లక్షల కోట్ల భారం పడుతున్నదిప్పుడు.బంగారం ధరలపై తప్పుడు అంచనాలు, అవగాహనా లోపం వల్ల కేంద్రంతోపాటు రిజర్వ్ బ్యాంక్ కూడా రిస్క్‌లో పడుతుండటం ప్రమాద ఘంటికల్నే మోగిస్తున్నది.

న్యూఢిల్లీ, మార్చి 25: సంప్రదాయ నగల కొనుగోళ్లకు ప్రత్యామ్నాయంగా చూపుతూ సాధారణ మదుపరుల దగ్గర్నుంచి బడా ఇన్వెస్టర్లదాకా అందర్నీ ఆకట్టుకోవాలని సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)పై మోదీ సర్కారు చేసిన ప్రచారం అంతా రివర్సైంది. దేశ, విదేశీ మార్కెట్లలో పరుగులు పెడుతున్న బంగారం ధరలతో ఎస్‌జీబీల్లో పెట్టుబడులపై రాబడులు అమాంతం పెరిగిపోయాయి.

గడవు తీరిన బాండ్లకు చెల్లిస్తూపోతే ఇప్పుడున్న ధరల ప్రకారం ఖజానాపై ఏకంగా రూ.1.12 లక్షల కోట్ల భారం పడుతుండటం గమనార్హం. అసలే స్టాక్ మార్కెట్ నష్టాలు, విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఒడుదొడుకుల సమస్యలతో తలలు పట్టుకుంటున్న కేంద్రానికి.. ఎస్‌జీబీల చెల్లింపులు తలకు మించిన భారంగానే పరిణమిస్తున్నదిప్పుడు. మరోవైపు ఈ దెబ్బకు సర్కారీ అప్పులు ఇంకా పెరగవచ్చన్న అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి.

### ఇదీ సంగతి..

బంగారం ధరలు రికార్డు స్థాయిల్లో కదలాడుతున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా గత వారం 10 గ్రాముల 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి రేటు రూ.91,950ని తాకింది. దేశీయ మార్కెట్‌లో ఇదే ఆల్‌టైమ్ హై. దీని ప్రకారం చూస్తే 2017లో ఎస్‌జీబీలను కొన్న ఇన్వెస్టర్లకు లాభాల పంట పండినట్టే. ఈ ఏడాది అప్పుడు కొన్న బాండ్లే మెచ్యూరిటీకి వస్తున్నాయి. నాడు తులం రూ.29,667.50గా ఉన్నది. ఇంచుమించుగా ఈ ధరల సగటుపైనే అప్పటి ఇన్వెస్టర్లు గోల్డ్ బాండ్లను కొన్నారు. అయితే ఇప్పుడు తులం రూ.90,450గా ఉన్నది. అంటే మూడు రెట్లకుపైగా ధరలు పెరిగాయి. దీంతో అప్పుడు రూ.2,966 పెట్టి గ్రాము కొన్నవారికి కేంద్రం ఇప్పుడు రూ.9,045 ఇవ్వాల్సి ఉంటుంది.అలాగే సదరు రూ.2,966పై వార్షిక వడ్డీ 2.50 శాతం చొప్పున అదనంగా చెల్లించాలి. ఈ లెక్కన ప్రతీ గ్రాముకు మొత్తంగా దాదాపు రూ.9,700 చెల్లించాలి. 2018, 2019లో ఎస్‌జీబీలను కొన్నవారికీ ఇంచుమించుగా ఇదే లాభం రానున్నది. ఆ రెండేండ్లూ గ్రాము ధర రూ.3,000–3,500 మధ్యే ఉన్నది. దీంతో ఇప్పుడున్న గరిష్ఠ ధరలకే లాభాలను ఒడిసి పట్టుకోవాలని ఇన్వెస్టర్లు భావిస్తే.. 2017 నుంచి 2019 వరకు కొన్నవారంతా బాండ్లను ప్రభుత్వానికి సమర్పించి నగదు చేసుకోవచ్చు. అదే జరిగితే ఖజానాపై ఒక్కసారిగా వేల కోట్ల రూపాయల భారం తథ్యం. మార్కెట్ ట్రెండ్‌ను చూస్తే ఇప్పట్లో ఈ ధరలు తగ్గేలా లేవు. ఇంకా పెరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు. పైగా ఈ ఏడాది ఆఖరుకల్లా తులం లక్ష రూపాయలకు చేరుతుందన్న అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో ఎస్‌జీబీలను కొన్నవారికి కాసుల వర్షం ఖాయమే.

ఆర్బీఐ లెక్కల్లో..: గోల్డ్ బాండ్లలో ఎంతమంది పెట్టుబడులు పెట్టారు? అన్న వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) స్పష్టంగా విడుదల చేయలేదు. అయితే 2024 వార్షిక నివేదిక ప్రకారం ఈ పథకం ద్వారా రూ.72,274 కోట్లను కేంద్రం సమీకరించినట్టు తెలుస్తున్నది. ఇది 146.96 టన్నుల బంగారానికి సమానం. చివరిసారిగా గత ఏడాది ఫిబ్రవరిలో ఆర్బీఐ ఎస్‌జీబీలను అమ్మింది. ఇప్పటిదాకా మొత్తం 67 విడుతల్లో గోల్డ్ బాండ్లను జారీ చేసింది. కానీ ఇందులో 6 మాత్రమే ఇన్వెస్టర్లు సొమ్ము చేసుకున్నారు.ఈ క్రమంలో ఆ మిగతా 61 విడుతల్లో అమ్మిన బాండ్లు 132 టన్నుల గోల్డ్‌కు సమానమవుతున్నది. దీని విలువ మార్కెట్‌లో ఇప్పుడు బంగారం ధరలతో చూస్తే రూ.1.12 లక్షల కోట్లుగా తేలుతున్నది. ఇప్పటికే పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన కేంద్రం.. ఈ చెల్లింపులు చేయాలంటే నెత్తి మీదున్న రుణ భారం ఇంకా పెరగక తప్పదు. మరోవైపు ఏమాత్రం తేడా వచ్చినా ఆర్బీఐ కూడా నమ్మకం పోగొట్టుకుంటుందన్న అభిప్రాయాలు నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## జూన్ నుంచి ఏటీఎం ద్వారా పీఎఫ్ విత్‌డ్రా!

**యూపీఐ ద్వారానూ విత్‌డ్రాకు అవకాశం**

**కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి సుమితా దావ్రా**

**న్యూఢిల్లీ,**

ఉద్యోగులు, కార్మికులకు ఉద్యోగ భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) శుభవార్త తెలిపింది. ఏటీఎం, యూనిఫైడ్ పేమె ంట్స్ ఇంటర్‌ఫేస్(యూపీఐ) ద్వా రా డబ్బును విత్‌డ్రా చేసుకునే విధానాన్ని ప్రవేశపెట్టేందుకు రంగ ం సిద్ధం చేసింది. ఈ సందర్భంగా కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ కార్యదర్శి సుమితా దావ్రా మాట్లాడుతూ ఈ ఏడాది మే లేదా జూన్ నెలాఖరు నుంచి యూపీఐ, ఏటీఎంల ద్వారా ఉద్యోగులు తమ పీఎఫ్ సొమ్మును నేరుగా విత్‌డ్రా చేసుకోవచ్చునని తెలిపారు. మన బ్యాంకు ఖాతాలో నుంచి తీసుకున్న మాదిరిగానే పీఎఫ్ ఖాతా నుంచి కూడా నేరుగా డబ్బులు ఏటీఎం కేంద్రాలతో పాటు గూగుల్ పే, ఫోన్‌పే లాంటి యూపీఐ యాప్‌ల ద్వారా డబ్బు డ్రా చేసుకోవచ్చు. లక్ష రూపాయల వరకు వెంటనే విత్‌డ్రా లేదా తాము కోరుకున్న బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేసుకోవచ్చునని సుమితా దవ్రా వివరించారు.



# విద్యుత్ షాక్ గురై పాడి గేదె మృతి



**కొమురవెల్లి, అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలం పోసాను పల్లి గ్రామంలో నిమ్మ మల్లారెడ్డి అనే రైతుకు చెందిన పాడి గేదె ప్రతిరోజు మాదిరిగానే గురువారం రోజున ఉదయం వ్యవసాయ పొలం గట్లపై గడ్డి మేస్తూ, ప్రమాదవశాత్తుగా విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద షాక్కు గురై పాడి గేదే మరణించినది. రైతు మల్లారెడ్డి చనిపోయిన గేదెను చూసి కంటతడి పెట్టడంతో స్థానిక రైతులు మల్లారెడ్డిని ఓదార్చినారు. సుమారు 80 వేల రూపాయల పాలిచ్చే పాడి గేదే కోల్పోయినందున, ఈ బీద రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని స్థానిక రైతులు, గ్రామస్తులు కోరారు.

# సిపిఐ ఆధ్వర్యంలో బొమ్మగాని ధర్మబిక్షం 14వ వర్ధంతి



**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

మూట కొండూరు : మండల కేంద్రములో బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతి సందర్భంగా గీతా పనివార సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ సిపిఐ మండల కార్యదర్శి గాథగాని మాణిక్యంపాల్గొని కామ్రేడ్ ధర్మాభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ బొమ్మ గాని భిక్షం తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక పోరాటాలు చేసి దున్నేవానికి భూమి అనే నినాదంతో పేద ప్రజలకు,భూస్వాముల దగ్గర నుండి వేలాది ఎకరాల భూమిని పంచిన నాయకుడు ధర్మ బిక్షం అని అన్నారు.అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకునిగా ఎదిగి నకిరేకల్ ఎమ్మెల్యేగా రెండుసార్లు, నల్లగొండ పార్లమెంటు సభ్యునిగా గెలు పొంది గీత పని వారి సంఘం వ్యవస్థాపక నాయకుడిగా గీతా పని వారి సంఘం ఏర్పాటు చేసి ఎక్కిన వారిదేతాడు చెట్టు అనే నినాదంతో ముందుకు వచ్చాడు.తాడుపై నుండి ప్రమాదవశాత్తు జారిపడిన వారికి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని దానితోపాటు గీతా పని వారి నాయకులకు 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెంచన్ ఇవ్వాలని రాష్ట్రంలో నీరపరిశ్రమ ఏర్పాటు చేయాలని ఎన్నో ఉద్యమాలు నడిపిన నాయకుడు ధర్మం భిక్షం అని అన్నారు.రెండోసారి నలగొండ పార్లమెంటులో పోటీ చేసినప్పుడు 486 గుర్తుల్లో ధర్మ బిక్షం గుర్తు కంకి కొడవలి రాగ, గుర్తుని వెతికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజల నాయకుడు, ప్రజల మనిషి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, కమ్యూనిస్టు నాయకుడు అని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గీతాపనివార సంఘం నిర్మాణ ప్రజల మనిషి బొమ్మగాని ధర్మం బిక్షం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గీతా పనివార సంఘం నాయకులు గాజుల వెంకటేశం, బోలగాని లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి వెంకటయ్య, కారు పోతుల సత్యనారాయణ, దూడల కొమరయ్య, సీసా ఇస్తారి, సీసా రాములు, కమ్యూనిస్టు నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తపాస్ పల్లి డ్యామ్ లోకి గోదావరి జలాలు

## ఏఎంసి చైర్మన్ నల్లనగుల శ్వేతా వెంకన్న

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



చేర్యాల, కొమురవెల్లి, మండలాల్లోని పలు గ్రామాల చెరువులలో నీళ్లు లేక పంట పొలాలు ఎండుతున్నాయని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి తెలియజేయడంతో, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి దేవాదుల ప్రాజెక్టు ద్వారా జనగామ నియోజకవర్గం ప్రాంతానికి నీళ్లు అందించడానికి బొమ్మకూరు డ్యామ్ కు నీటిని విడుదల చేయాలని గత కొన్ని రోజులుగా నీటిపారుదల శాఖ ఈ ఈ, ఏఈలకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న మాట్లాడుతూ జనగామ అభివృద్ధి ప్రదాత డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో నీటిని తపాస్ పల్లి డ్యామ్ లోకి గోదావరి జలాలను బుధవారం పంపింగ్ మొదలైందని ఏఎంసీ చైర్మన్ తెలియజేశారు.

# మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

తుర్కపల్లి : మండలం బిల్యా తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గుగలోతు లచ్చిరాం నాయక్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని మరియు గుగలోతు సుశీల కుటుంబాన్ని పరామర్శించిన బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే, ఎంపీటీసీగా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన సందర్భం గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, మరియు బిఆర్ఎస్ మండల నాయకుల పాల్గొన్నారు.





# వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా





## -మహా ధర్నాలో పాల్గొన్న ఖమ్మం జిల్లా వీఆర్ఏ వారసుల సంఘం నాయకులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 81, 85 ల ప్రకారం మిగిలిన 3,797 మంది విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని కొత్తగా తీసుకొస్తున్న గ్రామ పరిపాలనా అధికారి (జిపిఓ) పోస్టుల్లో విఆర్ఏ వారసులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ నిన్న ఇందిరా పార్క్ వద్ద జరిగిన మహాధర్నాలో పాల్గొన్న వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో విఆర్ఎలకు పేస్కేల్ వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది. ఆ హామీలను అమలు చేయాలని విఆర్ఎలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె పోరాటం ఫలితంగా గత ముఖ్యమంత్రి రెవెన్యూ అధికారుల సమక్షంలో విఆర్ఏ జెఏసి నాయకులతో చర్చలు జరిపి జీఓ నెం.81, 85లను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది విఆర్ఏ లలో డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్ ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్ లు గా పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్ రెవెన్యూ శాఖతో పాటు మున్సిపల్ ఇరిగేషన్ మిషన్ భగీరథ విద్యా వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది విఆర్ఎలను ప్రభుత్వం సర్దుబాటు చేసింది. మిగతా 3,797 మంది విఆర్ ఎ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 2 ఏండ్లు గా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది.జీఓ నెం.81, 85 ప్రకారం విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 2 యేండ్లు గా కళ్ళలో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నాము. జీఓలు ఇచ్చిన తర్వాత ఉద్యోగం రాకపోతుందా అని కొందరు, తండ్రి ఉద్యోగం కోసం అన్నదమ్ములకు ఉన్న అర ఎకరం, ఎకరం భూమిని రాసి ఇచ్చారు. అప్పులు చేసి తమ సోదరులకు లక్షల రూపాయలు వాటా క్రింద ఇచ్చారు. ఉద్యోగం రాక చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా, మానసికంగా విఆరి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. కొందరు మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 మంది విఆర్ఎలు మరణించారు. ఇంకా అనేకమంది విఆర్ఎలు అనారోగ్యాలకు గురవుతున్నారు. పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులను ఎంఎల్ఏ ఎంఎల్సీలను రెవెన్యూ అధికారులను కలిసి దండం పెట్టి మా సమస్యలు విన్నవించినా జిల్లా కలెక్టర్ ఆఫీసుల వద్ద ప్రజా భవన్ గాంధీ భవన్ వద్ద నిరసనలు తెలిపినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన కనిపించలేదు. ఇంకా ఎన్నాళ్ళు ఈ నిరీక్షణ. ఈ చావులకు అంతం ఎప్పుడు. ఇంకా ఎంతమంది చనిపోతే ఈ ప్రభుత్వానికి కనికరం కలుగుతుంది.అనుభవం అర్హతలున్నవారు రెవెన్యూ వ్యవస్థలోకి వస్తారు. ప్రభుత్వ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుంది. వారసత్వ విఆర్ఎల సేవలు రెవెన్యూ వ్యవస్థకు తోడవుతాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి. కొత్తగా ఉద్యోగాలు ఇవ్వాల్సిన పని లేకుండా తండ్రుల స్థానంలో వారి పిల్లలకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వడమే ప్రభుత్వం చేయాల్సిన పని. ప్రభుత్వానికి భారం కూడా పెద్దగా పడదు.ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం మేము పాలకులం కాదు - సేవకులం అని చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేపట్టే గ్రామ పరిపాలనా అధికారి (జిపిఓ) నియామకాల్లో 61 సం?లు వయస్సు పైబడిన 3,797 మంది విఆర్ఎల వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. ఈ మహా ధర్నాలో ఖమ్మం జిల్లా నుంచి వీఆర్ఏ వారసుల సంఘం జిల్లా అధ్యక్షులు చిర్ర నాగేశ్వరరావు ఇబ్రహీం నాగుల్ మీరా యాకూబ్ రమేష్ నాగుల్ షరీఫ్ ఎ పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల ప్రచారంపై సిఎం ఘాటు వ్యాఖ్యలు

## బిఆర్ఎస్ బాటలో మేం నడవడం లేదన్న సిఎం రేవంత్

## సిఎం వ్యాఖ్యలపై అసెంబ్లీలో బిఆర్ఎస్, ఎంఐఎం ఆందోళన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం సుప్రీంకోర్టులో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలా మాట్లాడుతారని ప్రతిపక్ష బీఆర్ఎస్, ఎంఐఎం సభలో ఆందోళనకు దిగాయి. స్పీకర్ పోడియం ఎదుట బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. కోర్టు పరిధిలో ఉన్న ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై సీఎం సభలో ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. వెంటనే కలగజేసుకున్న మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపక్షాల నిరసనలను తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి కోర్టు తీర్పు గురించి మాట్లాడలేదని.. కేవలం ఫిరాయింపుల విషయంలో గతంలో మాదిరిగానే వ్యవహరిస్తామని అన్నారని వివరణ ఇచ్చారు. సీఎం మాట్లాడిన దాంట్లో తప్పేమి లేదని.. ఉప ఎన్నికలు వస్తాయని బయట బీఆర్ఎస్ నాయకులు చేస్తోన్న బెదిరింపుల గురించి మాత్రమే మాట్లారని శ్రీధర్ బాబు స్పష్టత ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్లో కూడా ఇలాంటి అంశంపై చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. జ్యుడిషియరిని విమర్శించే హక్కు పార్లమెంట్‌లో కూడా ఉంటుందని అన్నారు. మంత్రుల వివరణతో సంతృప్తి చెందని బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు నిరసన కొనసాగించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అంతకుముందు సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. ప్రతిరోజు ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తున్నారు. 2014 నుంచి 2024 వరకు రాష్ట్రంలో ఎలాంటి సంప్రదాయం ఉందో అదే సంప్రదాయాన్ని మేం ఫాలో అవుతున్నాం అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ మంత్రి పదవులు ఇచ్చింది. మేం ఎలాంటి పదవులు ఇవ్వడం లేదు. వాళ్ల అడుగుజాడల్లో మేం నడవడం లేదు. ప్రతి రోజు ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తున్నారు. ఫిరాయింపుల అంశం కోర్టు పరిధిలో ఉంది. తెలంగాణలో ఎలాంటి ఉప ఎన్నికలు రావు. ఎమ్మెల్యేలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు.. అభివృద్ధిపైనే ఉందని అన్నారు. ఉపఎన్నికలు రావని ఖరాఖండిగా ప్రకటించిన సీఎం, అసెంబ్లీ సభ్యులు ఎవరూ ఈ విషయంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఉపఎన్నికలపై ఊహాగానాలు చేస్తున్నవారికి సమాధానం ఇస్తూ, ఇలాంటి అంశాలపై కాకుండా ప్రజా సమస్యలపై దృష్టిపెట్టడం మేలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇతర పార్టీ నేతలు తమ పార్టీలోకి వచ్చినా, మళ్లీ వెనక్కి వెళ్లినా, వాటితో సంబంధం లేకుండా ఉపఎన్నికలు జరిగే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. తెలంగాణ అభివృద్ధి తన ప్రాధాన్యత అని స్పష్టం చేసిన సీఎం, ఉపఎన్నికల గురించి చర్చించేందుకు తన సమయం వృథా చేసుకోవడం లేదు అని చెప్పారు. ఈ అంశం సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున, తీర్పు వచ్చిన తర్వాత తాము దానిని స్వీకరిస్తామని చెప్పారు. ఇక, బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరడం, ఆ వ్యవహారం హైకోర్ట్, సుప్రీంకోర్టుకు వెళ్లడం, త్వరలో కోర్టు తీర్పు రాబోతుందన్న వార్తలతో తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. వీరు రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లాల్సి వస్తుందని ఊహాగానాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బీఆర్ఎస్ నేతలు కొంత ఊపిరి పీల్చుకునే పరిస్థితి వచ్చింది. రాష్ట్ర రాజకీయాల్లో కొనసాగుతున్న అనిశ్చితి పట్ల ఆయన చేసిన ప్రకటనతో ఉపఎన్నికలపై వదంతులకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి.

# చలో కలెక్టరేట్ కు తరలి వెళ్లిన సిపిఎం నాయకులు.

**నడిగూడెం, అక్షిత న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన చలో సూర్యాపేట పోరుబాట కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాకు మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు భారీ స్థాయిలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేంతవరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, ఎస్.కె మస్తాన్,రేఖ తిరపయ్య, కేసగాని భద్రయ్య, సంపత్ పిచ్చయ్య, ముసుకు వీరస్వామి, కందుల సంజీవరావు, కిన్నెర వెంకన్న, ప్రజా సంఘాల నాయకులు,మహిళలు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.




# అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

## డిండి ఎస్ఐ రాజు

**డిండి / అక్షిత ప్రతినిధి :**

డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామ సరిహద్దు ప్రాంతంలో బుధవారం ఉదయం 5 గంటల సమయంలో ఏపీ 27 యు బి 6670, టీజీ జీరో ఫైవ్ సి 2 3 8 3 నెంబర్ గల వాహనాలు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని ట్రాక్టర్ పై ట్రాక్టర్ డ్రైవర్ అజయ్,కృష్ణ, పై కేసు నమోదు చేయడం జరిగిందని డిండి ఎస్ఐ రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఇతిహాసాల్లో కనని వినని కొత్త పాత్రలో..

'పుష్ప' ఫ్రాంచైజీతో అందనంత స్టార్‌డమ్‌ని సొంతం చేసుకున్నారు అల్లు అర్జున్. ప్రస్తుతం ఆయన అట్లీ దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. నిజానికి 'పుష్ప-2' తర్వాత ఆయన త్రివిక్రమ్‌తో సినిమా చేయాలి. కానీ ఆ ప్లేస్‌లో అట్లీ ప్రాజెక్ట్ వచ్చి చేరింది. నిర్మాత నాగవంశీ మాటల్లో దానికి గల కారణం తేటతెల్లమైంది. 'బన్నీ, త్రివిక్రమ్ కలయికలో మేం చేయబోయే చిత్రం దేశం గర్వించేలా ఉంటుంది. ఇండియన్ సినిమా హిస్టరీలో ఇప్పటిదాకా ఎవరూ టచ్ చేయని పాయింట్ ఇది. మైథాలజీ సబ్జెక్ట్‌తో ఈ సినిమా ఉంటుంది. అయితే.. ఇది రామాయణ, మహాభారతాలకు సంబంధించిన కథ కాదు. ఇది మన ఇతిహాసాల్లో ఎవరికీ తెలియని కొత్త కథ. ఎవ్వరూ చూడని కొత్త పాత్రలో ఇందులో బన్నీ కనిపిస్తారు. పానిండియా స్థాయిలో వందలకోట్ల భారీ బడ్జెట్‌తో సినిమా ఉంటుంది. దీనికి ప్రీప్రొడక్షన్ వర్క్‌కి ఎక్కువ సమయం అవసరం. ప్రస్తుతం త్రివిక్రమ్ ఆ పనిలోనే ఉన్నారు' అని తెలిపారు నాగవంశీ.





# ఉగాదిన శ్రీకారం

అగ్ర నటుడు చిరంజీవి తాజా చిత్రం 'విశ్వంభర' షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. ప్రస్తుతం సీజీ వర్క్ జరుగుతున్నదని సమాచారం. తొలుత ఈ చిత్రాన్ని మే నెలలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తాజా సమాచారం ప్రకారం జూన్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో చిరంజీవి తదుపరి సినిమాకు సిద్ధమవుతున్నారు. అనిల్ రావిపూడి దర్శకుడు. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్‌ను కొట్టారు అనిల్ రావిపూడి. దాంతో చిరంజీవితో ఆయన చేయబోతున్న సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. తాజా సమాచారం ప్రకారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించబోతున్నారని తెలిసింది. కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని, ఇందులో డ్యూయెట్స్ లాంటివి ఉండవని, ప్రేక్షకులకు చక్కటి వినోదాన్ని అందించడమే లక్ష్యంగా దర్శకుడు అనిల్ రావిపూడి స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని అంటున్నారు. షైన్‌స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.



# నాకు నేను ఎక్కువగా ఊహించుకుంటా!

'ఇందులో నా పాత్ర పేరు నీరా వాసుదేవ్. ఫారిన్ నుంచి ఇండియా వచ్చిన అమ్మాయిని. నాకు నేను ఎక్కువగా ఊహించుకుంటూ ఉంటా. ఈ ప్రపంచమంతా నా చుట్టూనే ఉంటుందని ఫీలవుతుంటా. క్యూట్‌గా బబ్లీగా నా పాత్రను దర్శకుడు వెంకీ కుడుముల డిజైన్ చేశారు. మీకు తప్పకుండా నచ్చుతుంది.' అని నటి శ్రీలీల అన్నారు. నితిన్‌కి జోడీగా ఆమె నటించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. వెంకీ కుడుముల దర్శకుడు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ సినిమాను నిర్మించారు. ఈ నెల 28న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం శ్రీలీల విలేకరులతో ముచ్చటించారు. 'వరుస రిలీజుల తర్వాత నా ఎడ్యుకేషన్ కోసం కాస్త గ్యాప్ తీసుకోవాలనుకున్నా. అలాంటి సమయంలో డైరెక్టర్ వెంకీ కాల్ చేసి, ఈ కేరక్టర్ వినిపించారు. రష్మికకు చాలా నచ్చిన పాత్ర ఇది. డేట్స్ కుదరక తను వదులుకున్నారు. దాన్ని నేను ఓకే చేశానని తెలిశాక, 'పుష్ప-2' లొకేషన్‌లో కలిసి నాకు ఆల్ ది బెస్ట్ చెప్పారు రష్మిక' అని శ్రీలీల గుర్తుచేసుకున్నారు.

# జయహెూ రామానుజ గీతాలు

స్వీయ దర్శకత్వంలో సాయివెంకట్ నటిస్తున్న చిత్రం 'జయహెూ రామానుజ'. జోశర్మ కథానాయిక. సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మాతలు. త్వరలో పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. మంగళవారం పాటల్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయివెంకట్ చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'తెలుగు ప్రజలకు రామానుజాచార్యుల గొప్పతనాన్ని తెలియజెప్పాలని ఈ సినిమా చేశా. తిరుమల వెంకటేశ్వరుడికి శంఖు చక్రాలను రామానుజాచార్యుల వారే బహూకరించారు. ఈ సినిమాలో నేను 11 పాత్రల్ని పోషించాను. ఇదొక రికార్డుగా భావిస్తున్నా' అన్నారు. భారీ స్థాయిలో అత్యున్నత సాంకేతిక విలువలతో ఈ సినిమాను నిర్మించామని నిర్మాత ప్రవల్లిక తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాతలు: సుదర్శనం సాయిప్రసన్న, సుదర్శనం ప్రవల్లిక, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: లయన్ సాయి వెంకట్.





# ఏదో ఏ జన్మలోదో..

కీరవాణి పాట రాయడం. దానిని ఇసైజ్ఞాని ఇళయరాజా స్వరపరచడం. ఆ పాటను దేవిశ్రీ ప్రసాద్ విడుదల చేయడం. ఈ స్వర త్రివేణీ సంగమాన్ని అరుదుగా జరిగే ఆసక్తికరమైన విషయంగా పేర్కొనవచ్చు. రూపేష్ హీరోగా నటిస్తూ నిర్మిస్తున్న కుటుంబ కథాచిత్రం 'షష్టిపూర్తి'. ఆకాంక్షసింగ్ కథానాయిక. రాజేంద్రప్రసాద్, అర్చన ముఖ్య పాత్రధారులు. పవన్ ప్రభ దర్శకుడు. ఇళయరాజా సంగీత దర్శకుడు. ఈ సినిమా కోసం కీరవాణి రాసిన 'ఏదో ఏ జన్మలోదో..' అంటూ సాగే గీతాన్ని ఇళయరాజా స్వరపరిచారు. ఆనన్యభట్ పాడారు. దేవిశ్రీప్రసాద్ పాటను మంగళవారం విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఈ పాటలో కథంతా చెప్పాలి. అందుకే కీరవాణిగారిని రాయమని అడిగాం. ఇళయరాజా సంగీతంలో పాట అనగానే ఆయన ఆనందంగా ఒప్పుకున్నారు. గొప్పగా రాశారు' అని తెలిపారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని కాశ గుడిసెల గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మంజూరు చేయించిన 5 లక్షల సిసి రోడ్డు పనులను, బుధవారం కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు కొమ్మురవి ఆధ్వర్యంలో, గ్రామ తాజా మాజీ సర్పంచ్ షేక్ సమీర్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షరీఫ్, మాజీ ఉపసర్పంచ్ చాంద్ బి, నాయకులు షేక్ హుస్సేన్, సుభాన్, ఇమామ్, దావూద్, షరీఫ్, మహబూబ్, మదర్, హజ్రత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

## ఎఇ రవీందర్ రెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 26 అక్షిత ప్రతినిధి :**

ఈ నెల 27 గురువారం నాడు ఉదయం 7.30నుండి 9 గంటల వరకు 33/11 కెవి సబ్ స్టేషన్ మిర్యాలగూడ నుంచి వచ్చే అశోక్ నగర్ మరియు శాంతి నగర్ ఫీడర్ క్రింద లైన్ వర్కు నడుస్తున్నది దాని కారణంగా అశోక్ నగర్ ఏరియా శాంతినగర్ ఏరియాలో సప్లై నిలిపివేయబడుతుందని టూ టౌన్ ఎఇ ఎ. రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# ఆడపిల్ల పుట్టడం అదృష్టం

## –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఆడపిల్ల పుట్టడం అదృష్టమని ఇంటిలో ఆడపిల్ల పుడితే స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపే విధంగా ఖమ్మం జిల్లాలో మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లాంఛనంగా ప్రారంభించారు. రామచంద్రాపురం గ్రామంలోని బానోతు కృష్ణవేణి– భరత్ నాయక్ దంపతులకు 2025 మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని ఈ సందర్భంగా ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్ ఫ్రూట్స్ సర్టిఫికెట్ అందించి శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భగవంతుడు అవకాశం ఇస్తేతనకు ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటానని ఆడపిల్లలు చూపించే ప్రేమ మగ పిల్లలు చూపరని కలెక్టర్ తెలిపారు. చదువులలో అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా బాగా రాణిస్తున్నారని ప్రతి తరగతిలో మొదటి మూడు స్థానాలలో అమ్మాయిలే ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు. మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య వ్యాపార ఆస్తి అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.

# విద్యార్థులకు భారతీయ చట్టాలు, ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

పీఎం శ్రీ పథకంలో భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రాయపర్తి లో ప్రముఖ వ్యక్తులచే ఉపన్యాసంలో భాగంగా ఉదయం , ప్రముఖ లాయర్ మరియు




ప్రేరణత్మక వక్త వెలాంగణి స్ఫూర్తి దాయకమైన ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. విద్యార్థులు తమ జీవితంలో సాధించవలసిన లక్ష్యాల గురించి వివరించి భారతీయ చట్టంలోని కొన్ని సెక్షన్స్ మరియు వాటి ఉపయోగాలని విద్యార్థులకి వివరించారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం వర్ధన్నపేట కౌన్సిలర్ కమలాకర్ ఫైనాన్షియల్ లిటరసీలో భాగంగా విద్యార్థులకి బ్యాంకింగ్ కి సంబంధించిన వివిధ అంశాల గురించి వివరించిసైబర్ నేరాల పైన అవగాహన కల్పించారు. అనంతరం వెలాంగణి, కమలాకర్ లను పాఠశాల ప్రిన్సిపాల్ సరిత మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించారు.

# 10 న మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఎన్నికలు

**మిర్యాలగూడ మార్చి 26 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 10 ననిర్వహించనున్నట్టు ఎన్నికల అధికారులైన న్యాయవాదులు ఎ.సుధాకర్ రావు, ఏచురి శ్రీనివాస్ లు బుధవారం నోటిఫికేషన్ లో తెలిపారు. బార్ లో 144మంది న్యాయవాదులు సభ్యత్వం కలిగి ఉన్నారు. 27న ఓటర్స్ జాబితా ప్రకటిస్తారని, 27, 28నఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు నామినేషన్లు స్వీకరణ, ఏప్రిల్ ఒకటిన నామినేషన్ల పరిశీలన, 2న నామినేషన్ల ఉపసంహరణ, 3న అభ్యర్థుల జాబితా ప్రకటన, 10న ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2గంటల బార్ అసోసియేషన్ లో వరకు పోలింగ్, వెంటనే మధ్యాహ్నం 3గంటల నుండి ఓట్ల లెక్కింపు. వెంటనే ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.

# జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్

**మిర్యాలగూడ, మార్చి 26 అక్షిత ప్రతినిధి :**



జమాతే ఇస్లామీ హింద్ మిర్యాలగూడ అధ్యక్షుడు ముహమ్మద్ యూసుఫ్ జీలాని ఆధ్వర్యంలో హిందూ, క్రిష్టియన్ సోదరులకు ఇఫ్తార్ విందును ముస్లిం షాదిఖానాలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జీలాని మాట్లాడుతూ ఈ విధంగా హిందూ, క్రిష్టియన్ సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం శుభపరిణామమని, హిందూ, క్రిష్టియన్ ముస్లింల ఐక్యతకు దోహదం చేసే కార్యక్రమం చేపట్టడం సంతోషకర విషయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త షేక్ ఖాజా మాట్లాడుతూ మానవులంతా ఒకే జంట ఆదమ్ హవ్వల సంతానమని అందరూ పరస్పరం సోదరులేనని, దైవం రంజాన్ ఉపవాసాలు కేవలం ముస్లింలకే విధించలేదు హిందూ మరియు క్రిష్టియన్ సమాజాలలో కూడా ఉన్నాయన్నారు. దైవం మనిషిని సృష్టించిన తరువాత మానవ మార్గ దర్శకత్వం కోసం దివ్య గ్రంథాలను, ప్రవక్తలను వివిధ కాలాలలో, వివిధ ప్రాంతాలలో ఒక లక్ష ఇరవై నాలుగు వేల మందిని పంపడం జరిగిందని ఆ క్రమంలో చిట్ట చివరి అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స) ని పంపడం జరిగిందని అన్నారు. కనుక మనమంతా వారిని ఆదర్శంగా తీసు కోవాలని తెలిపారు. మంచి పనులు చేస్తూ సమజానికి ఉపయోగ పడాలని కోరారు. కార్యక్రమంలో మౌజమ్ హుస్సేన్, జానిమియా, కలీం, సలీం అఖ్తర్ ఉదయ్ లు పాల్గొన్నారు.

# దుండిగల్ పురపాలక లో ఆస్తిపన్ను పై 90% వడ్డీ రాయితీ..

## ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి కమిషనర్..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**





రాష్ట్ర ప్రభుత్వం ఆస్తిపన్నుపై 90% వడ్డీ రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుండిగల్ పురపాలక కమీషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ కోరారు. ఆస్తి పన్ను బకాయిలపై ఉంచబడిన వడ్డీలో 90 శాతం మాఫీ చేస్తూ ఆస్తిపన్ను బకాయి దారులు అందరికీ వెసులుబాటు కల్పిస్తూ అన్ని మున్సిపాలిటీలలో ఈ అవకాశం వర్తించేలా బకాయిలపై వడ్డీ 90 శాతం కల్పించేందుకు ఒన్ టైం సెటిల్మెంట్ అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఈ అవకాశాన్ని 31.0 3 20 25. వరకు మాత్రమే అమల్లో ఉంటుంది కావున ఆస్తిపన్ను బకాయిలు ఉన్నవారందరూ మొత్తం ఆస్తిపన్ను వెంటనే చెల్లించి సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేస్తూ ఇదివరకు బకాయిలు ఆస్తి పన్నులు వడ్డీతో సహా చెల్లించిన వారికి బకాయి వడ్డీ పై 90 శాతం మాఫీ చేయబడిన అమౌంటు రాబోయే ఆర్థిక సంవత్సరానికి అడ్వాన్స్ టాక్స్ కింద సర్దుబాటు చేయడం జరుగుతుందని ఈ సువర్ణ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ కోరారు..

# బొమ్మకూరు డ్యాం నుండి తపస్పల్లి డ్యాంకుకు నీళ్లు విడుదల...

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనగుల శ్వేతా వెంకన్న.

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



బచ్చన్నపేట , చేర్యాల కొమరవెల్లి ,మండలంలో పలు గ్రామాల చెరువులలో నీళ్లు లేక పంట పొలాలు ఎండుతున్నాయని...వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి తెలియజేయడంతో వారు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి దేవాదుల ప్రాజెక్టు ద్వారా జనగామ నియోజకవర్గం ప్రాంతానికి నీళ్లు అందించడానికి బొమ్మకూరు డ్యామ్ కు నీటిని విడుదల చేయాలని గత కొన్ని రోజులుగా నీటిపారుదల శాఖ ఈ ఈ, ఏఈలకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న మాట్లాడుతూ జనగామ అభివృద్ధి ప్రదాత డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మంత్రులతో మాట్లాడి నీటిని తపస్పల్లి డ్యామ్ కు పంపింగ్ , నీళ్లు విడుదల చేయడం జరిగింది అని (పంపింగ్ మొదలైందని) తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, జంగిటి విద్యనాథ్, అల్వాల ఎల్లయ్య, పెద్దపాటి కరుణకర్ రెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ ని కలిసిన ఖమ్మం జిల్లా నేతలు దుర్గా ప్రసాద్, మొహమ్మద్ జావిద్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



క్షేత్ర స్థాయిలో పార్టీ పటిష్టపరచడం పై పార్టీని నమ్ముకొని ఉన్నవారికి నామినేట్ పదవులల్లో ప్రాధాన్యత ఇవ్వాలనిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ డిల్లీలో యువజన కాంగ్రెస్ కార్యాలయం లో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవులపై చర్చించి ఎప్పటి నుండో పార్టీలో కష్ట పడుతున్నవారికే ప్రాధాన్యత ఇచ్చే విధంగా కృషి చేయాలని మీనాక్షి నటరాజన్ ని కోరారు. ఆమె సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు.

# బాధిత కుటుంబాలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండలంలోని జగన్నాథ పల్లి గ్రామానికి చెందిన మచ్చ సాయిలు, మండల కేంద్రానికి చెందిన కసరబోయిన కొమురయ్య, గుండెబోయిన ఎల్లయ్య, కసరబోయిన కొమురయ్య(బొక్కయ్య)ఇటీవల వివిధ కారణాల వల్ల మరణించగా బుధవారంనాడు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, బి ఆర్ఎస్ నాయకులు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి తల 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ ఎంపీటీసీ అయిత రామచందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు గబ్బెట యాకయ్య, ఎల్ల స్వామి, ఎనగందుల యాదగిరి, ఎండి అక్బర్, ఉబ్బని సింహాద్రి, బండి లింగన్న, ఎండి యూసుఫ్, మైస వెంకటేశం, చందు సతీష్, ఉబ్బని మధు, బండారి అశోక్, చందు లక్ష్మణ్, గారె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కుస్తున్నారు

## సభా నిబంధనలకు విరుద్ధంగా సిఎం ప్రకటన

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై జడ్జిమెంట్ ఎలా ఇస్తారు

## అందుకే సభనుంచి వాకౌట్ చేశామన్న హరీష్ రావు

**హైదరాబాద్,**

పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాడని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంట్ వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదని పార్లమెంటరీ ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్ క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అందుకే తాము సభలో అభ్యంతరం చెప్పామని, నిరసనగా వాకౌట్ చేశామని అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్క ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్‌ని కంట్రోల్ చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్టైన్ చేయడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు. ఒకరోజే హైదరాబాద్‌లో రెండు అత్యాచార ఘటనలు, రెండు హత్యలు జరిగాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు ఆత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకని ప్రశ్నించారు. రూ. 5000 కోట్లు– ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్. ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? అని ప్రశ్నించారు. జానారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

గురువారం, 27 మార్చి 2025 పేజీలు : 8


## త్యాగానికి మరో పేరు కామ్రేడ్ ధర్మ బిక్షం



వార్త 8లో

# పది పరీక్షల్లో ఇబ్బందులు తలెత్తొద్దు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి:**

పదో తరగతి పరీక్షలలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా, కొండమల్లెపల్లి కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో పోలీస్ భద్రత, బుధవారం పరీక్షకు హాజరైన విద్యార్థులు, పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్, జిరాక్స్ కేంద్రాల మూసివేత, పరీక్ష కేంద్రంలో తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు, ప్రథమ చికిత్స ఏర్పాట్లు, తదితర అన్ని వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సవ్యంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. దేవరకొండ ఎస్పీ మౌనిక ,ఆర్డిఓ రమణారెడ్డి ఉన్నారు.



## ధర్మబిక్షం ఆశయ సాధనకు కృషి

వార్త 8లో



## చైత్ర ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

వార్త 8లో

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి

శాలిగౌరారం మార్చి 26 అక్షిత న్యూస్ : శాలిగౌరారం మండలం అంబారిపేట గ్రామానికి చెందిన కుంచం రమేష్ కు 60 వేలు, కప్పల లక్ష్మమ్మ కు 50 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శాలిగౌరారం మండల కాంగ్రెస్ నాయకులు గుత్తా రవీందర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా గుత్తా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ప్రజా పాలన చేస్తుందన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



## భక్తిశ్రద్ధలతో సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలి

వార్త 8లో

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



ఆరోగ్య సమస్యలు రాకుండా మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎప్పటిలాగే ఓపి రిజిస్టర్ ,సిబ్బంది హాజరు రిజిస్టర్ ,ఇన్ పేషెంట్లు, ఔట్ పేషెంట్లు, మందులు, ఇతర స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. బుధవారం ఓపి పేషంట్ల వివరాలను డాక్టర్ శ్రీదేవితో అడిగి తెలుసుకున్నారు. కాగా బుధవారం చింతపల్లి పి హెచ్ సి కి 84 మంది రోగులు రాగ, కొంతమంది ఇన్ పేషెంట్లు, అవుట్ పేషంట్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి ద్వారా వివరాలను కనుక్కున్నారు. ఆసుపత్రి ఏ సమస్యతో వచ్చారని? ఏ జబ్బుతో బాధపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు . గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కెనాన్ ద్వారా అందిస్తున్న సేవలను డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పీ హెచ్ సిలో కాన్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి ఆహారాన్ని తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారితో పాటు, వారి పిల్లలు బాగుంటారని తెలిపారు. అం తకుముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసి పిల్లలతో ముఖాముఖి మాట్లాడారు. తరగతి గదిలోకి వెళ్లి వారి విద్యా సామర్ధ్యాలను తెలుసుకున్నారు. పాఠశాల కిచెన్ గది బాగా లేకపోవడం, రూఫ్ సరిగా లేకపోవడంతో డిఇఓ తో మాట్లాడి వెంటనే వాటిని బాగు చేయించాలని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.ఆ తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో తాగునీటి సరఫరా, తదితర అంశాలపై దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులతో మాట్లాడారు.తాగు నీటి ఎలా ఉందని ఏఈ ని అడిగి తెలుసుకున్నారు. హరిజనాపురంలో వాటర్ ట్యాంకు పాతబడిపోయిందని, కుర్మపల్లి, కురుమేడ్ గేట్ల వద్ద సమస్య ఉండగా, ఇది వరకే డిఎంఎఫ్టి ద్వారా జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేశారని,పనులు మొదలు పెడుతున్నామని ఏఈ చెప్పారు. హరిజనపురంలో కొత్త వాటర్ ట్యాంకు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతేకాక అప్పటివరకు నీటి ఇబ్బందులు లేకుండా కొత్త బోర్ వేసుకునేందుకు కలెక్టర్ అనుమతిం చారు.జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి ,తహసిల్దార్ రమాకాంత్ శర్మ, మిషన్ భగీరథ ఏ ఈ తదితరులు ఉన్నారు.

# మంత్రివర్గంలో లంబాడీ ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం కల్పించాలి.



**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో లంబాడీ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరుతూ కాంగ్రెస్‌కు చెందిన లంబాడీ ఎమ్మెల్యేలు పార్టీ అధిష్టానానికి లేఖ రాశారు.కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షీ నటరాజన్‌లకు లేఖ పంపారు.ఈ సందర్భంగా,ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో 32 లక్షల లంబాడీ సామాజిక వర్గం ఉన్నప్పటికీ,మంత్రివర్గంలో వారికి ప్రాతినిధ్యం దక్కలేదని ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. తెలంగాణలో శాసనసభ ఎన్నికల్లో లంబాడీ సామాజిక వర్గం కాంగ్రెస్‌కు విశేష మద్దతు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో లంబాడీ ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని కోరారు.లంబాడీ సామాజిక వర్గాని గుర్తించి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి

వరంగల్,అక్షిత బ్యూరో:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. పరిశీలించారు.బుధవారం నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఏర్పాటు చేసిన భూమి పూజలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. మార్చి 31లోపు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకున్నట్లయితే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి నేరుగా తీసుకురావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్యాప్చర్ చేసి జియో ట్యాగింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వేసవికాలం రావడంతో గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైతే వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ మండలంలోని నరకపేటలోని మిషన్ భగీరథ పంప్ సెట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఇందిరమ్మ హౌసెస్ పిడి గణపతి, తహసీల్దార్ ఉప్పు కృష్ణ, ఎంపీడీఓ నరసింహమూర్తి,మిషన్ భగీరథ ఏ. ఇ,ఏపీఓ వెంకటనారాయణ, కార్యదర్శి పాల్గొన్నారు.



# అండర్పాస్ బ్రిడ్జి కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తాం...!

## మోకు కనక రెడ్డి సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మాణం జరుగుతున్న బైపాస్ రోడ్ లో అండర్పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజలను ఆదుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో గత 62 రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న... కేంద్ర ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం సరైనది కాదన్నారు బుధవారం జనగామ సిపిఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి అధ్యక్ష వహించగా... సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... అభివృద్ధి పేరుతో రోడ్డు మూసివేసి సుమారు 10,000 మందికి ఉపయోగపడే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం సరైన కాదన్నారు. ఇప్పటికే అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకపోవడంతో పాటు అన్ని రాజకీయ పార్టీల సహకారం కూడా కోరడం జరిగిందన్నారు. అదే సందర్భంగా భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి కూడా వినతిపత్రం ఇచ్చి బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం నుంచి స్పందన లేకపోవడం వలన మూడో విడత మొదటి రెండు ఇందిరమ్మ కాలనీలకు ఎస్ రెడ్డి నగర్... మూడో విడత ఇందిరమ్మ కాలనీ ఎల్లముల సిద్ధంకి చౌదరి పెల్లి పెద్ద రామ చర్ల పోసన్నపేట శ్రీనివాసపురం గుండ్లగూడెం వెళ్లే గ్రామాల ప్రజలకు ఇబ్బందులు జరుగుతాయని చెప్పిన అధికారులు పట్టించుకోకుండా ఉండడం సరి అయింది కాదన్నారు. బుధవారం రోజు నుండి దశలవారీగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో పోరాటాన్ని ఉదృతం చేయడంతో పాటు బైపాస్ రోడ్డు పనుల నిర్మాణం జరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, సింగారపు రమేష్, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్య వెంకట మల్లయ్య, బూడిద ప్రశాంత్, పల్లెర్ల లలిత, మంగ బీరయ్య, నాయకులు ధర్మభిక్షం, మల్లేష్, ఆనందం, జయ, ఎల్లయ్య, బిక్షపతి, సంపత్, హరీష్, సుధాకర్, రాజు, బాలస్వామి పాల్గొన్నారు.



# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించడం బాధ్యతగల కేంద్ర ప్రభుత్వ కర్తవ్యం

## – ఆర్బీఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అయితే మహాత్మా గాంధీ కి సంబంధం ఏమిటి?

## – కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సూటి ప్రశ్న

ప్రపంచవ్యాప్తంగా ఏమో కానీ భారతదేశంలో మాత్రం పనిచేసేది ఒకరు ఫలితం అనుభవించేది మరొకరు అనే సామెత అన్ని రంగాల్లో స్పష్టంగా చూడవచ్చు. అందుకే సొమ్ము ఒకడిది సోకొకడిది అనే సామెత ప్రభలంగా ప్రజల నాలుకల పైన ఉన్నది అందుకు కరెన్సీ నోట్లపైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని అనాదిగా చేస్తున్న డిమాండ్ ఆర్బీఐ స్ఫూర్తి ప్రదాత అయినప్పటికీ విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధంలేని గాంధీ బొమ్మను ముద్రించడం అంటే సొమ్ము ఒకడిది సోకొకడిది అన్నట్లే కదా!. ప్రధానంగా స్వాతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్ నాయకత్వంలో ప్రత్యేకమైనటువంటి సాధ పోరాటం భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ వంటి విరోచిత సాహస నేపథ్యం కలిగిన స్వాతంత్ర సమరయోధుల నాయకత్వంలో జరిగిన పోరాటం చివరికి వాళ్ళ బలిదానం చూస్తే వారికి చరిత్రలో ఉన్న స్థానం ఎంత? అయినా ఎంతో చిన్న వయసులో ఈ దేశం కోసం ప్రాణాలర్పించినటువంటి అమరవీరులకు స్థానాన్ని ప్రజల నిలబెట్టడం తప్ప. అయితే స్వాతంత్ర పోరాటానికి మాత్రం ప్రధాన చిరునామాగా మహాత్మా గాంధీని భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా కొనియాడడం అంటే నిజంగా ప్రజా ఉద్యమానికి కొంత వక్ర భాష్యం చెప్పడమే నేమో అని అనుమానం రాక మానదు. కరెన్సీ నోట్లపైన ప్రధానంగా మహాత్మా గాంధీ ఫోటోను ముద్రించడాన్ని జీర్ణించుకోలేనటువంటి కొన్ని ప్రజా సంఘాలు అదే ఆలోచన కలిగినటువంటి బుద్ధి జీవులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు కరెన్సీ నోట్లపైన అంబేద్కర్ ఫోటో సాధన సమితి పేరుతో ఏర్పడినటువంటి ప్రజా సంఘం గత 5 సంవత్సరాలుగా జేరిపోతుల పరశురాము నాయకత్వంలో పల్లె నుండి ఢిల్లీ వరకు ప్రజా చైతన్య రథయాత్రలు, ప్రజా పోరుయాత్రలు, ఢిల్లీలో 19 సార్లు ధర్నాను నిర్వహించి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారి నేతృత్వంలో ఉపరాష్ట్రపతి లోక్సభ స్పీకర్ కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రులను గవర్నర్ లను రాజ్యసభ సభ్యులను పార్లమెంటు సభ్యులను మరియు జాతీయ పార్టీల అధ్యక్షులను కలిసి వినతిపత్రం సమర్పించడం ఆ క్రమంలో జరిగినటువంటి వీరోచిత పోరాటంగా మనం గుర్తించవలసినటువంటి అవసరం ఉన్నది. కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి పేరుతో కొనసాగుతున్నటువంటి ఈ కార్యక్రమానికి ముగింపుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆలోచింపజేయడం కోసం 26 మార్చ్ 2025 బుధవారం రోజున ఢిల్లీలో బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో వందలాదిమంది కళాకారులచే ధూమ్ ధామ్ కార్యక్రమాన్ని నిర్వహించడం ఈ కార్యక్రమానికి డాక్టర్ జేరిపోతుల పరుశురాం పర్యవేక్షణ జరపడం మనం గమనించవలసినటువంటి విషయం. ఇదే సందర్భములో కరెన్సీ నోట్లపైన అంబేద్కర్ ఫోటో ఆవశ్యకత ఏమిటి? ప్రస్తుతం ఉన్నటువంటి గాంధీ బొమ్మను ముద్రించడానికి గల కారణాలేమిటి ? డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఆర్.బి.ఐ కి కరెన్సీ నోటు గల సంబంధం ఏమిటి? అనే విషయాన్ని క్రింది నుండి పై స్థాయి వరకు గుర్తించగలిగితేనే ఈ డిమాండ్ను మరింత బలోపేతంగా తీసుకువెళ్లడానికి అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఒక్కసారి కరెన్సీ నోటు ఎలా పుట్టింది బ్యాంకింగ్ వ్యవస్థ భారతదేశంలో ఎలా ప్రారంభమైంది ఇతర అనేక దేశాల వాళ్ళు ఈ దేశాన్ని పరిపాలించిన కాలంలో ఏ రకంగా బ్యాంకింగ్ వ్యవస్థ వుంది అనే విషయాన్ని అవలోకనం చేసుకోవడం అవసరం.

## భారతదేశంలో ఆర్బీఐ అవతరణ

## నేపథ్యం

సాధారణంగా పూర్వకాలంలో ప్రజలు వస్తూ మార్పిడి ద్వారా తమ ఆర్థిక కార్యక్రమాలను నిర్వహించుకునే వాళ్ళు సామాజిక పరిణామ క్రమంలో కరెన్సీ నోటు వాడకలోకి రావడం ప్రారంభం కావడంతో ముఖ్యంగా భారతదేశంలో ఫ్రెంచ్ ప్రభుత్వము బ్యాంకులను మొదటిసారిగా స్థాపించినది ఆ తర్వాత క్రమంలో 1806లో బ్రిటిష్ వారు బెంగాల్లో మొట్టమొదటి బ్యాంకును, 1840లో రెండవ బ్యాంకును ముంబైలో, 1843లో మూడవ బ్యాంకు ను మద్రాస్ లో స్థాపించగలిగినారు. అయితే ఈ బ్యాంకులు కేంద్ర బ్యాంకులుగా కాకుండా ప్రెసి డెన్షియల్ మరియు ప్రొవె న్షియల్ బ్యాంకులుగా మాత్రమే పని చేసినవి 1881లో అవది బ్యాంకును భారతీయుల యాజమాన్యంలో బ్రిటిష్ పెట్టుబడులతో స్థాపించినప్పటికీ ఈ బ్యాంకులు మాకు వద్దని మన భారతీయులు 1894లో చండీగఢ్లో మొట్టమొదటిసారిగా పంజాబ్ నేషనల్ బ్యాంకును స్వతంత్రంగా స్థాపించుకోవడం జరిగింది. ఏది ఏమైనా స్వ దేశి ఉద్యమం, మొదటి ప్రపంచ యుద్ధం, జలియన్వాలా బాగులో 1913లో జరిగినటువంటి మా రణకాండ, సహాయ నిరాకరణ ఉద్యమం వంటి అనేక కార్యక్రమాలకు గాంధీ నాయకత్వం వహించినప్పటికీ కొన్ని హింసా సంఘటనలు జరగడంతో గాంధీ ఉద్యమాన్ని మధ్యలో విరమించుకోవడంతో అనివార్యంగా సాయిధ పోరాటం రాజగురు సుఖదేవ్ భగత్ సింగ్ లాలాల జపతిరాయ్ చంద్రశేఖర్ ఆజాద్ వంటి అనేకమంది వీరుల నాయకత్వంలో పోరాటం తారాస్థాయికి చేరుకున్నది. అప్పుడు ప్రాణ నష్టం ఆస్తి నష్టం బాగా జరిగినట్లుగా తెలుస్తూ ఉంటే ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం ప్రొవెన్షియల్ బ్యాంకులను 1921 లో ఇంపీరియల్ బ్యాంకుగా ఏర్పాటు చేసినట్లు చరిత్ర ద్వారా తెలుస్తున్నది. కానీ అది కేంద్ర బ్యాంకుగా తన విధులు నిర్వహించడంలో విఫలం కావడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు 1923లో సగటు మనిషి ఆర్థిక కోణాన్ని దృష్టిలో ఉంచుకొని" రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం(ది ప్రాబ్లెమ్ ఆఫ ద రూపీ అండ్ ఇట్స్ ఆరిజిన్) ఇండియన్ బ్యాంకింగ్ చరిత్ర" అనే పుస్తకాన్ని రాసి బ్రిటిష్ ప్రభుత్వానికి రాయల్ కమిషన్కు సైమన్ కమిషన్కు 1926లో సమర్పించడం ద్వారా బ్రిటిష్ ప్రభుత్వంలో అలజడి చలనము కలిగినట్లు తెలుస్తున్నది. ఈ కమిషన్లు బ్రిటిష్ ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ ఇండియా ఆవశ్యకత గురించి చెప్పడంతో 1934లో సెంట్రల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదించగా వెంటనే 19 35 ఏప్రిల్ ఒకటవ తేదీన రిజర్వ్ బ్యాంక్ ఆఫ ఇండియా అమల్లోనికి రావడం చాలా గర్వంగా భావించవలసిన అవసరం ఉంది. దాని వెనుక అంబేద్కర్ గారి కృషిని గుర్తించడం ఎంతో అవసరం అదే సందర్భంలో 1949లో బ్యాంకులను జాతీయం చేయడంతో పాటు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టాన్ని తీసుకురావడానికి కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేసినట్లుగా తెలుస్తుంది. 1950 జనవరి 26వ తేదీ నుండి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమల్లోనికి వచ్చినప్పటికీ తొలి ప్రభుత్వం అంబేద్కర్ని గుర్తించలేదు కానీ 1969లో గాంధీ జన్మించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఐదు రూపాయల మీద పది రూపాయల నోట్ల మీద గాంధీ బొమ్మను ముద్రించడం ఆనాటి ప్రభుత్వం ప్రారంభించి ఇప్పటికీ అదే విధానాన్ని కొనసాగిస్తున్నది తద్వారా కరెన్సీ అనగానే గాంధీ బొమ్మ తప్పనిసరి అనే విషయం పిల్లవాడి నుండి పెద్దల వరకు కూడా అర్థమయిపోయింది కానీ దాని వెనుక కృషి చేసినటు వంటి అంబేద్కర్ను మాత్రం ఈ దేశం మరిచిపోవడం విచారకరం, వి ద్డూరం, శోచనీయం, అమానుషం, అనాగరికం కూడా.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మను చిత్రించడం రక్షణ కర్తవ్యం

కరెన్సీ నోట్లపైన గాంధీ బొమ్మను చిత్రించడాన్ని వ్యతిరేకించడం కంటే కరెన్సీ నోట్లకు బ్యాంకింగ్ వ్యవస్థకు ఆర్థిక వ్యవస్థకు రూపాయి దాని సమస్య పరిష్కారానికి ఇ తోదికంగా కృషి చేసినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మను ముద్రించడం చాలా అవసరం సందర్భోచితం కూడా. అవసరమైతే మహాత్మా గాంధీ బొమ్మను ఇతర అనేక సందర్భాలకు ఉపయోగించుకున్న ఎవరికి అభ్యంతరం ఉండకూడదు కానీ ప్రభుత్వాలు ఇప్పటికైనా సంబంధంలేని వ్యక్తులను చిత్రించడం సంబంధము సమర్ధత ఉన్నటువంటి వాళ్లను అగౌరవపరిచి వివక్షతకు గురి చేస్తున్న సందర్భంలో కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి పేరుతో కొనసాగుతున్నటువంటి గత ఐదు సంవత్సరాలు పోరాటం ఒక ప్రత్యేక రూపకల్పనగా 26 మార్చ్ 2025 రోజున చలో ఢిల్లీ పేరుతో ధూమ్ ధాం కార్యక్రమం కొనసాగించడానికి దేశ ప్రజలందరూ మద్దతు పలకాలి. అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకురావడం కూడా చాలా అవసరం. ఈ నేపథ్యంలో జరుగునున్న ధూమ్ ధామ్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయడం, చర్చించుకోవడం, ఆ కార్యక్రమం నేపథ్యాన్ని ప్రస్తావించడం ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించవలసినటువంటి అవసరం ఎంతగానో ఉన్నది. ఈ సాధన సమితి పోరాట నేపథ్యంలో 18 మంది ఎంపీలు రాష్ట్రపతికి ఉపరాష్ట్రపతికి ఆర్బీఐ గవర్నర్కు లేక రాయడం కూడా జరిగినట్లుగా ఉద్యమ పోరాట సంస్థ తెలియజేస్తున్నది. ఈ క్రమంలో బీసీ సంఘాలు, దళిత సంఘాలు, ప్రజాసంఘాలు, అంబేద్కర్ సంఘాలు, ఆర్థిక సంఘాలన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం పైన సందర్భోచితమైనటువంటి ఒక డిమాండ్ గా దీనిని ఒత్తిడి తీసుకురావడానికి పోరాటం చేయవలసిందిగా ఈ సందర్భంగా పిలుపు ఇవ్వడం సందర్భోచితంగా ఉంటుంది. ప్రత్యేకంగా 2025 ఏప్రిల్అం టే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు జన్మించి 134 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ డిమాండ్ ను కేంద్ర ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం ఉంది చరిత్రను ఈ ప్రభుత్వాలు విస్మరించడం బాధ్యతారాహిత్యం కూడా ఎందుకంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే నేడు ఆర్.బి.ఐ లే నే లేదు అని అంటే అతిషయోక్తి కాదు. ఈ అంశాన్ని అత్యంత కీలకంగా భావించవలసినటువంటి అవసరం ఉంది. ఎందుకంటే శ్రమ చేసిన వాళ్లకు కనీస గుర్తింపునివ్వడం, పనిచేసిన వాడికి ఫలితం దక్కడం, పోరాటం చేసిన వాడికి చరిత్రలో పేరు నిలిచిపోవడం కనీస సంస్కారం. ఆ సంస్కారాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలబెడతాయని ఈ డిమాండ్ ను పరిశీలిస్తాయని మనసారా కోరుకుందాం.ఆశిద్దాం. ఆ వైపుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకు వద్దాం.

( కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ 2025 మార్చి 26న చలో ఢిల్లీ కార్యక్రమం డాక్టర్ ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో జరగనున్న ధూమ్ ధామ్ సందర్భంగా ఈ వ్యాసం )



**రమేష్ ముత్యాల**

**జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త**

# ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది.





## కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన6 గ్యారెంటీ స్కీములు అమలు చేయాలి.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

ప్రజాసమస్యలుపరిష్కరించకుంటే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతి కాంగ్రెస్ కు తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం సిపిఎం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని, ఎస్సారెస్పీ పరిధిలో ఎండిపోయిన వరి పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఎం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి ప్రజలు అడగకున్నా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏ ఆమె నేటికీ అమలుకు నోచుకోలేదు అని విమర్శించారు. రైతాంగానికి అరుణమాఫీ చేశామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం నేటికీ అనేకమందికి రుణమాఫీ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి రైతు భరోసా పథకాన్ని అందించాల్సిన ప్రభుత్వం కేవలం రెండు ఎకరాలకు మాత్రమే రైతుబంధు ఇచ్చి చేతులు దులుపుకుందని అన్నారు. గృహలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు నెలకు2500 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ ఇవ్వలేదన్నారు. వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అందిస్తామని ఏడాదికి 12000 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఇందిరమ్మ పథకం ద్వారా 5 లక్షల రూపాయలతో పేదల ఇండ్ల నిర్మాణం సాధ్యం కాదన్నారు. రాష్ట్రము, కేంద్రం కలిపి ఒక్క ఇంటికి 15 లక్షల చొప్పున ఇంటి నిర్మాణ వ్యయాన్ని పెంచాలన్నారు. ఉపాధి కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు పనులు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీలు రెండు పూటలా హాజరు వేయాలని చెప్పడం కరెక్ట్ కాదన్నారు. గత 11 సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు పత్రికలకే పరిమితమైన తప్ప ఆచరణలో పేదలకు రేషన్ కార్డులు అందలేదన్నారు. వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు, చేతివృత్తిదారులు కొత్త పింఛన్లు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లాలో వందలాది గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో అనేక గ్రామాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తి కాకపోవడంతో శిథిలవస్తులోకి చేరుకున్నాయని ప్రభుత్వం తక్షణమే అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు బడ్జెట్ కేటాయించి పూర్తి చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేసి ఆదుకోవాలన్నారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం ఆస్తి పన్నును గ్రేటర్ హైదరాబాదులో 90 శాతం వడ్డీ మాఫీ అమలు చేస్తుందని రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలకు, నగర పంచాయతీలకు90 వడ్డీ మాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ ద్వారా తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గ పరిధిలో ఎండిపోయిన వరి పంటలకు ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం కార్యకర్తలు కలెక్టరేట్ లో కి చుచ్చుకుపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కలెక్టర్ వెంటనే రావాలని సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్వి నంద లాల్ పవర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు, కళారూపాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు, మట్టిపల్లి సైదులు, కోట గోపి జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, దండ వెంకటరెడ్డి, జె. నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, కందాల శంకర్ రెడ్డి, కొప్పుల రజిత, మద్దెల జ్యోతి, బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, బెల్లంకొండ సత్యనారాయణ, దుగ్గి బ్రహ్మం, పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, మిట్టగనుపుల ముత్యాలు, మేకన బోయిన శేఖర్, ప్రజా సంఘాల బాధ్యులు బచ్చల కూర రాంబాబు, తంగేళ్ల వెంకటచంద్ర, మర్రి నాగేశ్వరరావు, బోయిళ్ళ నవీన్ తదితరులు పాల్గొన్నారు.





# గ్రామీణ వైద్యులపై దాడులు సరికాదు





## -తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

గ్రామీణ వైద్యుల పై దాడులు సరికాదని తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం అన్నారు బుధవారం ఖమ్మం జిల్లా కొణిజర్ల ఓ ఫంక్షన్ హాల్ లో జిల్లా గ్రామీణ వైద్యుల సంఘము జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ గ్రామీణ వైద్యులు సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం మాట్లాడుతూ గ్రామీణ వైద్యుత్ సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గ్రామీణ వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో మమేకమై ఇంటికి వచ్చి వైద్యం చేసుకుంటారని కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా గ్రామీణ వైద్యుల పాత్ర అమోఘమం తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ కార్యక్రమాల ద్వారా శిక్షణ ఇప్పించాలని కోరారు. గ్రామీణ వైద్యుల సమస్యలు బాధ్యతలు హక్కుల విషయంలో ఎలాంటి పేతుబద్ధతకు తావివ్వకుండా పాలకుల వైఖరి వల్ల గ్రామీణ వైద్యులు దాడులను ఎదుర్కోవల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని తిప్పి కొట్టడానికి గ్రామీణ వైద్యులు అందరూ సంఘటితంగా తమ హక్కుల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల రాష్ట్ర నాయకులు ఎల్ గోపాలరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాలేశ్వరరావు కార్యదర్శి కెవిఆర్ కోశాధికారి రహీం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామారావు కార్యదర్శి కారుమంచి సత్యనారాయణ నాయకులు దేవరకొండ నాగభూషణం గుడారి నాగేశ్వరరావు రొంటే రామలింగం ఆదినారాయణ చారి పాల్గొని ప్రసంగించారు.

# బోడా శారద ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ చిన్న తండా కి చెందిన బోడా. శారదా ఇటీవల అనారోగ్యం తో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారినీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం నగదు ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని వారికి కాంగ్రెస్ పార్టీ ఏళ్ల వేళలా అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్ భాస్కర్ పూల్ సింగ్ కళ్లెం శేశిరెడ్డి భద్రు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వావిల్ కోల్ నుండి వడ్డెర గూడెం గ్రామానికి తండాకు జర రోడ్డు వేయండి సారు

## ఎమ్మెల్యే సార్ జర మా ఊరు రోడ్డు పట్టించుకోండి

**డిండి / అక్షిత ప్రతినిధి :**

డిండి మండలం వావిల్ కోల్ గ్రామం నుండి వడ్డెర గూడెం గ్రామానికి, తండాకు బ్రాహ్మణపల్లికి జర రోడ్డు వేయండి సారు అని వేడుకుంటున్న గ్రామాల ప్రజలు రోడ్డు పూర్తిగా గుంతల మయంగా కావడంతో వాహనాలకు ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు గత ప్రభుత్వంలో రోడ్డు సాంక్షన్ కావడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే రోడ్డు ఆగిపోయిందని చిన్నపాటి వర్షం వస్తే రోడ్డు మార్గాన వెళ్లాలంటే చాలా ఇబ్బంది కరంగా మారిందని ఇప్పుడైనా ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని రోడ్డు వెయ్యాలని వేడుకుంటున్నారు రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయడంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే చాలా ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే బాలునాయక్ చొరవ తీసుకొని రోడ్డు వేయాలని గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.



# నాసిరకంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు.



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

నాసిరకంగా, ఇష్టారీతిగా సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని రాంసాగర్ మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో 1వ వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ క్రిందా రూ.10 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులలో ఇసుక వాడకుండా మొత్తం డస్ట్ వాడుతూ నాసిరకంగా నిర్మిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఏఈకి తెలియజేసినప్పటికీ కూడా అతడు పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంబంధం లేదని, బిఆర్ఎస్ నాయకులె రోడ్డు నిర్మాణ పనులు చూసుకుంటారని మాట్లాడుతున్నారన్నారు. రోడ్డు నిర్మించిన రెండు రోజులకే పగుళ్లు ఏర్పడుతున్నాయని, రోడ్డు వేసిన మూడు రోజులకు కూడా క్యూరింగ్ చేయడం లేదని ఆరోపించారు. స్థానిక నాయకులు కమిషన్లకు కక్కుర్తి పడి స్థానికులకు కాకుండా బయట వారికి కాంట్రాక్టు ఇచ్చి నాసిరకంగా నిర్మాణ పనులు చేపిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్డు కింది భాగం మట్టిని తొలగించకుండా పైనే సిసి రోడ్డు పోయడం ద్వారా రోడ్డు ఎత్తు పెరిగి ఇండ్లకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ విషయాన్ని పై అధికారులతో పాటు ఇన్చార్జి మంత్రి కొండ సురేఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సురేష్, రామకృష్ణ, కొండారి స్వామి, ఎండి.అన్వర్, రాజు, నర్సింలు, నవీన్, కొండారి కిష్టయ్య పాల్గొన్నారు.

# బచ్చన్నపేట పశువుల అంగడి రహదారి వేలం...!

## 5 లక్షల, 18 వేల రూపాయలు మంచాల వినయ్ దక్కించుకున్నారు...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చున్నపేట మండల కేంద్రం లోని గ్రామపంచాయతీలో బుధవారం పశువుల (సంత) రహదారి పాట వేలం వేయగా... 5 లక్షల, 18 వేల రూపాయలు మంచాల వినయ్ కైవసం చేసుకున్నారు. తై బజార్ ను రూపాయలు 2,55,000/- లతో దేవిని నాగేష్ దక్కించుకున్నారు. డక్క 27,000/- రూపాయలతో మంచాల వివేక్ పాట పాడి వారి పేరు మీద నమోదు చేసుకున్నారు. ఈ వేలం పాటలు నేటి నుంచి 31 మార్చి 2026 సంవత్సరం వరకు ఉంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్, ఎంపీడీవో వెంకట మల్లికార్జున్, పంచాయతీ ఈవో నరసింహ చారి, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, అంగడి వేలం పాట సభ్యులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మధ్య వైశాల్యాలు పెంచి ప్రజా సమస్యలు మరచిన కేంద్ర ప్రభుత్వం




## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మతం పేరుతో ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తూ ప్రజల్లో విభజన తెచ్చి ప్రజా సమస్యలపై పోరాడకుండా కుట్ర చేస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సిపిఎం రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల సమగ్ర అభివృద్ధి-ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజా చైతన్య పాదయాత్ర మంగళవారం రాత్రి మునిపంపుల గ్రామానికి చేరుకున్న సందర్భంగా జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తన వ్యక్తిగత ఎజెండా అయినా మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజా సమస్యల్ని గాలికి వదిలేసిందన్నారు డీలిమిటేషన్ లో భాగంగా దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంటుల్లో ప్రాతినిధ్యాన్ని తగ్గించి బిజెపి ఇతర రాష్ట్ర ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. కేంద్రం నుండి గ్రామాలకు రావాల్సిన అభివృద్ధిని నిధులు రోడ్లు పథకాలు చేరడం లేదని ఉపాధి హామీ పథకం నిధులను పక్కదారి పట్టించి నిర్వీర్యం చేస్తుందన్నారు. అంబానీ,ఆదాని లాంటి కార్పొరేట్ శక్తులకు లోపాయకారంగా ఊడిగం చేస్తూ దేశాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదల సమస్యల పరిష్కరించడంలో పాలకులు చొరవ చూపడం లేదు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల్ని అధ్యయనం చేసి ప్రజల బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

### ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దాకా పోరాటం ఆగదు

**– ఎండి జహంగీర్ జిల్లా కార్యదర్శి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా సిపిఎం పోరాటం ఆగదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ అన్నారు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కినంక హామీలను మరచి ప్రజలను మోసం చేస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలు అమలు చేయడంలో చోద్యం చేస్తుందని దరఖాస్తుల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు



చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, పాదయాత్ర బృందం సారధి జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కందుల హనుమంతు, గొరిగి సోములు, బొడిగె రజిత, వేముల సైదులు, కొమ్ము అంజమ్మ,మేడి గణేష్, శానకొండ రామచంద్రం, వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి నోముల రమేష్, తాళ్లపల్లి జితేందర్,తొలుపునూరి చంద్రశేఖర్, గంటెపాక శివకుమార్,జోగుల శ్రీనివాస్, బూడిద బిక్షం, మేడి బాషయ్య,యాదాసు నరసింహ,పులిపలుపుల నాగార్జున,అప్పం సురేందర్,హేమలత, ధనమ్మ,శారద తదితరులు పాల్గొన్నారు.




# శెట్టి భాస్కర్ కి గీటు రాయి పుస్తకం అందచేసిన ఎంపిజే



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రంజాన్ మాసమును పురస్కరించుకొని ఖమ్మం ట్రైనిటాట్స్ స్కూల్ అధినేత శెట్టి భాస్కర్ ని ఎంపిజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీమ్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎంపిజే జిల్లా అధ్యక్షులు ఖాసిమ్ వారికి గీటురాయి పుస్తకమును అందించారు.

# ఆస్తిపన్నుపై 90 వడ్డీ రాయితీ

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ మార్చి 26 అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం ఆస్తిపన్నుపై 90 వడ్డీ రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ కోరారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దాన కిషోర్ ఈ మేరకు జిఓఆర్టీ నెంబర్ 154 ఈ నెల 25న జారీ చేశారని తెలిపారు. పేరుకుపోయిన ఆస్తిపన్ను 2024-25సంవత్సరం వరకు బకాయిలపై వడ్డీ 90 శాతం కల్పించేందుకు ఒన్ టైం సెటిల్మెంట్ కింద 90 శాతం వడ్డీపై రాయితీ రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఈ సౌకర్యం కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. భవిష్యత్తు చెల్లింపులో కూడ రాయితీ సర్దుబాటు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారని తెలిపారు. ప్రతి ఒక్క ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానీశ్వరి ఉన్నారు.



# డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన

## తిరుమలగిరి సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు తిరుమలగిరి యస్ ఐ వెంకటేశ్వర్లు మండల కేంద్రం లోని అనంతారం మోడల్ స్కూల్ లో సైబర్ నేరాలపైన, ఆన్ లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎ యస్ ఐ నికోలస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి కె నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, ఆన్ లైన్ బెట్టింగ్స్,గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఏ టి ఎం కార్డ్ వివరాలు, ఓ టి పి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 నెంబరు కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అనంతారం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ వెంకన్న గౌడ్, కానిస్టేబుల్ హరిబాబు, సైదులు, పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, గోపయ్య,ఈశ్వర చారి, కృష్ణ నాగార్జున, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# మనస్థాపానికి గురై విద్యార్థిని ఆత్మహత్య..

**ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో**

పదో తరగతి పరీక్ష పత్రం లీకేజీ వ్యవహారం తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ దుమారం లేపుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఇదే సమయంలో నకిరేకల్ నియోజకవర్గం కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన చెరుకు పూజిత (15) పదో తరగతి పరీక్షలు సరిగా రాయలేదని ఫెయిల్ అవుతానని భయంతో ఆత్మహత్యకు పాల్పడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన చెరుకు నగేష్ సరితల కూతురు పూజిత స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి అభ్యసిస్తుంది.పదో తరగతి పరీక్షలు గత 21వ తేదీ నుంచి రాస్తూనే ఉంది. అయినా పరీక్షల్లో ఫెయిల్ అవుతానని భయంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చిన తన తమ్ముడు గమనించి స్థానికులకు సమాచారం అందించారు. వెంటనే ఇంటికి వచ్చిన తన తల్లిదండ్రులు స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ కు చూపించగా మృతి చెందినట్లు తెలిసింది. దీని పై తల్లి సరిత పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రస్తుతం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సన్నబియ్యం పంపిణితో మా పేదోళ్ల ఇంట ఉగాది పండుగ

## -కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సన్న బియ్యంను ఉగాది పండుక్కి పంపిణీ చేస్తే మా పేదోళ్ల ఇంట్లో నిజమైన ఉగాది పండుగను జరుపుకుంటామని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆయన బుధవారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోందని నిరుపేదలకు చెందాల్సిన రేషన్ షాపులోని దొడ్డు బియ్యం అక్రమార్కులు రాష్ట్రాలు దాటించి సొమ్ము చేసుకుంటున్నారని పేదల నోటికి చెందాల్సిన అన్నం దొంగల పాలవుతుందని భావించి ఎలాగైనా నిరుపేదలకు న్యాయం చేయాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యమంత్రి తో పాటు పౌర సరఫరాల మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సన్న బియ్యం పంపిణి చేస్తేనే బియ్యం దొంగలకు అడ్డుకట్ట వేయొచ్చని చర్చించి సన్న బియ్యం ప్రజలకు పంపిణి చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు నిరుపేదల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందుకు అనుగుణంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీకి ప్రజా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఇందులో భాగంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గమైన హుజూర్నగర్లో ఈ పథకాన్ని ఉగాది పండుగ పర్వదిననా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌర సరఫారల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం మా నిరుపేదలకు ఆనందంగా ఉన్నదనీ సన్న బియ్యం పంపిణి చేసి నిజమైన పెదలపార్టీ కాంగ్రెస్ పార్టీ అని నిరూపించిందని, రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్న ధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించడం ప్రభుత్వ కృషికి నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి మంత్రులకు నియోజకవర్గ ఎమ్మెల్యేకు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.



# ఎస్సీ వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పించిన సీఎం మంత్రుల చిత్రపటాలకు పలాభిషేకం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫ్లెక్సీ ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసిన మాదిగ సంఘాల నేతలుమాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల నిరీక్షణ ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేసి న మాదిగ మాదిగ ఉప కులాల న్యాయమైన కోరిక ఎస్సీ వర్గీకరణ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టం చేసిన సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గకి పూలు చల్లి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని ధన్యవాదాలు తెలియజేసిన మాదిగ సంఘాల నాయకులు లంకా వెంకటేశ్వర్లు మాదిగ ఎమ్మార్పీఎస్ టి స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టి గురుమూర్తి మాదిగ మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇటికలాలత మాదిగ చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కొరకప్పు రామారావు ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా గ్రామ మండల జిల్లా మాదిగ ఉప కులాలను కలుపుకొని విజయచరాలీలు సభలు నిర్వహించాలని యావత్ జాతికి పిలుపునిచ్చినారు.ఈ కార్యక్రమంలో సకుర్తి వంశీ మాదిగ అన్నపాక గురుమూర్తి మాదిగ జంగం నరేష్ మాదిగ కుక్కల రమణ మాదిగ నాగమణి మాదిగ సంగీత మాదిగ గోపి మాదిగ ప్రవీణ్ మాదిగ విజయ్ కుమార్ మాదిగ మహిళ నాయకులు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జే మునుగోడు నియోజకవర్గం - ఉపాధ్యక్షులుగా నక్క శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ జే మునుగోడు నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా నక్క శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని దామెర గ్రామానికి చెందిన నక్క శ్రీనివాస్ నాంపల్లి ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ గా పనిచేస్తున్నాడు. బుదవారం చండూరు మండలంలో నిర్వహించిన నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షునిగా చండూర్ కు చెందిన ప్రభాకర్ ఎన్నికగా నాంపల్లి కి చెందినా నక్క శ్రీనివాస్ ను మునుగోడు నియోజకవర్గం టి యు డబ్ల్యూ జే (ఐజేయు) ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శిగా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# త్యాగానికి మరో పేరు కామ్రేడ్ ధర్మబిక్షం

## సూర్యాపేట జిల్లాకు కామ్రేడ్ ధర్మ భిక్షం పేరు నామకరణం చేయాలి

## మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేటతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, త్యాగానికి మరో పేరు అమరజీవి కామ్రేడ్ ధర్మభిక్షం అని సూర్యాపేట జిల్లాకు ఆయన పేరును ప్రభుత్వం పరిశీలించి నామకరణం చేయాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జి, జగదీశ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు. రెండు పర్యాయాలు పార్లమెంట్ సభ్యునిగా, మూడు పర్యాయాలు సూర్యాపేట శాసనసభ్యునిగా, ప్రజాప్రతినిధిగా, రాజీలేని పోరాట యోధుడిగా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి ఆదర్శప్రాయంగా నిలిచిన గొప్ప మహనీయుడని కొనియాడారు. గీతా పనివారల సంఘాన్ని ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికుల సోదరుల హక్కుల సాధనకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. చదువుకు ప్రాధాన్యత కల్పించి విద్యను ప్రోత్సహించారని జిల్లా ప్రజల్లో చైతన్యం కల్పించారని అన్నారు. చివరి క్షణం వరకు ప్రజల మనిషిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని చెప్పారు. భవిష్యత్ తరాలకు ఆదర్శంగాప్రాయంగా నిలిచారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా విరోచితమైనటువంటి పందాన్ని ఎంచుకొని పోరాటం చేసిన మహనీయుడని వారి పోరాట జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. వారు కోరుకున్న సమసమాజ నిర్మాణం జరగాలని గతం, వర్తమానం, అనుగుణంగా మార్గదర్శకులుగా ప్రజల పక్షాన పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకురాలు అనంతుల మల్లేశ్వరి, బొమ్మగాని నాగభూషణం, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, దొరపెల్లి శంకర్, బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, దంతాల రాంబాబు, ఖమ్మం పాటి అంతయ్య, గుగులోతు రాజారాం, సిపిఐ ఎమ్మెల్ జిల్లా కార్యదర్శి మండారెడ్డి డేవిడ్ కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, సిపిఎం నాయకులు ఎలుగూరి గోవింద్, ఖమ్మం పాటి రాము, నిమ్మల ప్రభాకర్, దేశ గాని హేమలత, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, పార్టీ కార్యకర్తలు ,ప్రజాసంఘాల బాధ్యులు ,అభిమానులు, మేధావులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ధర్మ బిక్షం ఆశయ సాధనకు కృషి

**మిర్యాలగూడ మార్చి 26 అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతి సభను నిజామాబాదులో ఘనంగా నిర్వహించారు బొమ్మగాని ధర్మ భిక్షం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక పోరాటాలు నిర్వహించారని నాయకులన్నారు. దున్నేవానికి భూమి గీసేవానికే తాటి చెట్టు కావాలని నినాదంతో గీత కార్మికు లను ప్రజలను చైతన్యం చేసి అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రజలకు ఎమ్మెల్యేగా ఎంపీగా అనేక సేవలందించిన ఘన చరిత్ర ఉన్నది. కార్యక్రమంలో మిర్యాలగూడకు చెందిన రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, అధ్యక్షులు మొయినుద్దీన్ కార్యదర్శి గురుజ రామచంద్రం, సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్, బండమీది వెంకన్న, ధోటీ పాండు, మందుల పాండు, మాలిగ లింగయ్య పాల్గొన్నారు.

# చైత్ర ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## సీఐ కొండల్ రెడ్డి

**శాలిగౌరారం మార్చి 26 అక్షిత న్యూస్ :**

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రితో పాటు, మజ్జిగ ప్యాకెట్లను అందజేస్తున్న చైత్ర ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి అన్నారు. బుధవారం శాలిగౌరారం లోని జడ్పీ స్కూల్, గీతాంజలి హైస్కూల్ పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు సీఐ కొండల్ రెడ్డి, శాలిగౌరారం ఎస్ ఐ సైదులు మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేశారు. ఫౌండేషన్ వారు ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వారు చైత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో శాలిగౌరారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, ప్రతినిధులు గుజలాల్ శేఖర్ బాబు,గుండ్ల రామ్మూర్తి, కర్నాటి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూసారాన్ని రక్షించి భూగర్భ జలాలను కాపాడాలి

**సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ శ్రీకాంత్**

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేసవికాలం ఎండ తీవ్రతకు భూగర్భ జలాలు అడుగంటి పోకుండ నీటి నిలువలు చెక్ డ్యాములు ఊరకుంటల సామర్థ్యం పెంచాలని నీటిని పొదుపుగా వాడుకోవాలని సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ మదకద్రవ్యాలు వాడకం ఆరోగ్యానికి హానికరం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు, మాగి శంకర్. పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలి

## -నిరుపేద ముస్లిం మైనార్టీలకు రంజాన్ కిట్స్ పంపిణీ

## -ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి డాక్టర్ వేల్పుల విజేత



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నెలవంక దర్శనంతో ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు సోదర సోదరీమణులు కఠోర ఉపవాస దీక్షలు నిర్వహిస్తూ మళ్ళీ నెలవంక పునః దర్శనతో అతి త్వరలో రంజాన్ పండుగను జరుపుకోబోయే సోదర సోదరీమణులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణ అధికారిణి డాక్టర్ వేల్పుల విజేత అన్నారు. జర్నలిస్ట్ జానిపాషా నేతృత్వంలో ప్రతి ఏటా రంజాన్ పండుగను పురస్కరించుకుని నిరుపేద ముస్లిం మైనార్టీ సోదరులకు తన వంతుగా రంజాన్ కిట్స్ అందించడం జరుగుతుందని చెప్పారు. సోదర సోదరీమణుల బ్లెస్సింగ్స్ తో పాటు ఆ అల్లాహ్ దీవెనలు కూడా వుండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ పుణ్యకార్యంలో రఘునాథపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్ ఎన్ ఆర్ఐ యూసుఫ్ అలీ (స్పెక్ట్రా కాలేజీ) యాసిన్ భాయ్ వారి తండ్రి జనాబ్ ఇబ్రహీం పేరుతో సేవ కార్యక్రమాల నిర్వహణ ప్రశంసనీయమని ఆమె అన్నారు. రంజాన్ పండుగ అంటేనే దాన ధర్మాల పండుగ అని తోటి వారికి సహాయ సహకారాలు అందిస్తే మనకు ఆ అల్లాహ్ కృప వుంటుందని ఆమె ఆకాంక్షించారు. ఉపవాస నిర్వహణ సందర్భంగా కొంతమంది మహిళా మణులు ముస్లిం మైనారిటీ సోదరీమణులు నివాసాలలో దివ్య ఖురాన్ పఠనం వయసు రీత్యా రాలేనివారి నివాసాలకు కిట్స్ చేరవేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందని మొత్తం 105 కిట్స్ ను బుధవారం ఖమ్మం నగరంలోని 4 వ డివిజన్ లో జర్నలిస్ట్ జానిపాషా నివాస ఆవరణలో పాండు రంగాపురం గొల్లగూడెం రమణగుట్ట గోపాలపురం ముస్లిమ్ మైనారిటీ సోదరీమణులకు కిట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జానీపాషా టిఎస్ చక్రవర్తి తెలంగాణ కెరటం రామకృష్ణ నాయక్ ఫయాజ్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

